Regd No. N 45 / M 3289

గోలకొండ పత్రిక

సంవత్సరమునకు	౬-౦-౦
ఆరుమాసములకు	౩-౦-౦
విడిపత్రిక	౦-౧-౦

విదేశములకు

సంవత్సరమునకు ౧౪ షిల్లింగులు
ఆరుమాసములకు ౮ ,,

మరా:— ఆరుమాసముల తక్కువ కాలపు చందాకు పత్రిక పంపబడదు.

గోలకొండపత్రిక

103273
ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

సంపుటము ౧౨ | హైద్రాబాదు - దక్కన్ ౨౫ ఆబాన్ ౧౩౪౮ ఫ. శా.శ. ౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర భాద్రపద బ.౧౧ గురువారము | సంచిక ౪౧

యూరపు - ఇవేళ రేపు

మరొక మహాసంగ్రామ సూచన

ఆధునిక రాజకీయములలో వివిధజాతులను సంపాదించినవారు, కోల్పోయినవారము— Haves and Have nots—రెండు వర్గములలో విభాగించుట అచారముగా నిశ్చితమైనది. ప్రపంచ మహాసంగ్రామ ఫలితముగా వర్సెలీసు ట్రియానన్, న్యూయిలి సంధిపత్రములవలన లాభములు గడించిన గ్రేటుబ్రిటన్, ఫ్రాంసు వంటివారు మొదటివర్గమునకు చెందినవారుగా గలరు. ఈసంధిపత్రములవలన రాజ్యభాగములు పోగొట్టుకొనినవారో లేక వీని నియమములకు వ్యతిరిక్తముగా ప్రత్యే కాసంతృప్తిగలవారు రెండవవర్గమువారుగా గలరు. యూరపుఖండము నందు గ్రేటుబ్రిటన్, ఫ్రాంసుతోబాటు పూర్వపు ఆస్ట్రియా, హంగరి సామ్రాజ్యము నుండి చీల్చియేర్పడిన రాజ్యములు సంపాదించినవారికి చెందినవి. ఇక కోల్పోయిన వారిలో జర్మని, ఇటలీ, హంగరి, ఆస్ట్రియా, మరియు బల్గేరియాగలవు. రష్యాదేశము గత మహాయుద్ధ పర్యవసానముగా కొంతభాగము కోల్పోయినను ప్రస్తుత పరిస్థితులున్నటులనే యుంచుట కపేక్షించుచున్నందున దానిని సంపాదించిన వర్గమునందు చేర్చవచ్చును. మరియు యిటలీ మహాయుద్ధానంతరము ఆస్ట్రియా హంగరియా సామ్రాజ్యభాగము పొందగలిగినప్పటికిని, యుద్ధపరిశిష్టములో యిప్పుడు పొందినదానికన్న అధికముగా నభిలషించుచుండుటచే కోల్పోయినదానినిగా లెక్కించవలసియున్నది. ఇటలీ ౧౯౧౫ నాటి "రహస్యపు లండన్ యొడంబడిక" లోని షరతులవలన మిత్రమండలిలో చేరుటకు ప్రేరేపింపబడినది. డాల్మేషియన్ తీరమేగాక మరెన్నియో విషయములు బ్రిటను, ఫ్రాంసు యొడంబడిక యందు, వాగ్దానములుగలవు. కాని అతర్వాత శాంతి మహాసభవారు జూగోస్లావియాకు ప్రసాదించిరి. (సంధియొడంబడికలో యీప్రాంతము సర్బన్, క్రోట్సు, స్లోవెన్సు సామ్రాజ్యనామముతో వ్యవహరింపబడినది)

ఆస్ట్రియా

ఆస్ట్రియా ముఖ్యముగా అసంతృప్తి గాంచవలసియుండెను. కాని అది తన అదృష్టమును నిందించుచున్నటుల తెలియుచున్నది. ఇంతేగాదు కోలుపోయిన ప్రదేశములను సంపాదించుకొను దివ్యస్వప్నములు గాంచకుండ నందున యిది అంత భయంకరముగా లేదనవచ్చును. క్యాథలికవర్గము, కృషీవలులలోని యొకతెగ వారి చేదోడుగలిగిన చాన్సలర్ షూషింగు నాయకత్వమందలి ప్రభుత్వపక్షము ప్రస్తుతపు ఆస్ట్రియా సరిహద్దులనే నిలుపుకొనుట యందే తృప్తిగాంచుచున్నది; కాని యువజనముమాత్రము విప్లవస్వప్నముల దిలకించుచు హృదయమునందు జర్మనితో సఖ్యతకలిగించుట కభిలషించుచున్నది. ప్రభుత్వపక్షము తిరిగి యేక చ్ఛత్రాధిపత్యము—Monarchical Government—స్థాపించుటకు, ఆర్చిడ్యూకు ఆటోను చక్రవర్తిగా నిర్ణయించుట కాలోచించుచున్నటుల అప్పుడప్పుడు వినబడుచున్నది, ఆస్ట్రియా స్వయముగా చిచ్చు రగులుకొలిపే శక్తికలిగి లేకున్ననుకాని అనాలోచితముగా కలతజెందించు తత్వముగాగలదు. జర్మని తనలో చేర్చుకొన దలచుచున్నది. ఫ్రాంసు, ఇటలీ దానిస్వతంత్రము సంరక్షింప సమకట్టినవి. ఈయుభయవర్గములమధ్య తెలివియందలో విశ్రాంతిపొంద మలంకరించి పూర్వుల సింహాసన మధిష్టించుటకు కృటలుబన్నుచు పద్ధతులు తయారుచేయుచున్న అర్చిడ్యూకు ఆటోగారి యమంగళకరపు యువకమూర్తిగలదు.

బల్గేరియా

రెండవవేళ్ళ బలధ్యాపమునకు మించినశాంతియుతమగు బల్గేరియాకంటె కోల్పోయిన సామ్రాజ్యముగలదు. ౧౯౧౨-౧౩ నాటి బల్కన్ యుద్ధము, మరియు ప్రపంచ మహాసంగ్రామ ఫలితముగా దీని ప్రదేశముల దీనిప్రక్కవారు (రుమేనియా, గ్రీసు, సర్వియా—ఇప్పుడు జూగోస్లావియా) ఆక్రమించుకొనిరి. అన్యుల దృష్టికగోచరముగా నుండునటుల యిదిలోలోన క్రుళ్లుచున్నను, భాగ్యకాలమును ఆశించుచునేయున్నది. క్రొత్త రాజ్యావరణమునందు మాత్రము సహాయస్థితియే గలదు.

హంగరి

ప్రచారవిషయ సంబంధములో దీని కపారచలనముగలదు. దీని ప్రచారకులు యూరపునందంతటను సంచరించుచున్నారు. దీని సరిహద్దుల పునర్విమర్శనముకై గొప్ప ప్రభుత్వముల సహాయము బడయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి సైనికదృష్టికిదొకముఖ్య భాజకము గాలేదు. దీని ప్రాచీన సరిహద్దుల, జనాభాలో సగముకన్న హెచ్చు జకోస్లావాక్యా, జూగోస్లావియా (పూర్వపుసర్వియా) రోమానియా లకు గోల్పోయినవి.

సోవియేటురష్యా

ఇటీవల కొంతకాలము క్రిందివరకు రష్యా ప్రపంచమునందంతట విప్లవము కలిగించుటలో తీవ్రమైన చిచ్చుకట్టిగా ఆలోచించు చుండెను.

> సుభాషు చంద్రబోసు <

రోజురోజు దృశ్యము మారుచున్నది. రాజకీయ జోశ్యములు సులభములుగావు. ఒకవిషయ మనిశ్చయము. సమరమే సిద్ధించిన 'వర్తమాన స్థితి' గురించి జర్మనీసవాలుపై మధ్య పూర్వ యూరపునందు కలుగుట సంభవము. కాని సమరముజరుగునా? ప్రత్యుత్తరము ముఖ్యముగా బ్రిటిషుపై ఆధారపడియున్నది. జర్మని తిరిగి ౧౯౧౪ నాటి పొరపాటులను తిరిగినలుపదు; సమరమునకు కాలుదూరదు. ముఖ్యముగా బ్రిటను తనకు వ్యతిరేకముగా నిలిచినదని తెలిసిన. ౧౯౧౪ లో నున్నట్టి బ్రిటను సమరరంగమున ప్రవేశించిలేదని విశదమైన సమరమున కాకర్షింప బడవచ్చును. మధ్య లేక పూర్వయూరపు సమరమునందు బ్రిటను, ఫ్రాంసు తటస్థులుగా నుండుట కేకమైన, ప్రాక్ఛిశయందు భానోదయమగునటుల యూరపునందు సమరమారంభమగుట నిశ్చయము. ఫ్రాంసు ఒకవేళ సోవియేటు రష్యాతో నేకమైన, బ్రిటను తటస్థభావము వహించిన సంగ్రామమేర్పడుట నిశ్చయము. ఫలితము సందేహాస్పదము.

ప్రస్తుతము రెండు దృశ్యముల—స్పేన్, బాల్కన్స్—పరిశీలించుచుండు టత్యవసరము. జనరల్ ఫ్రాంకో జయమొందిన యీజయము ఇటలీ, జర్మనీది; అనగా మధ్యధరాసముద్రమునందు బ్రిటను ఆధిపత్యాంతము. ఖండమునందే సమరమారంభమైన ఫ్రాంసునకు దుష్కాలమాసన్న మగుననుట నిక్కము.

బాల్కన్సులో, చకోస్లావాక్యానుండి రుమానియా, జుగోస్లావియా విడదీయుటయందు జర్మని జయమొందిన, యుద్ధరూపమున ౬ గంటల వ్యవధిలో ప్రేగును ఆక్రమించుకొని కొంతకాలమునకు చెకోస్లావాక్యాను లోబరచుకొనును. కాని ఆగహనసమస్య—రష్యా—అటులే నిలిచిపోవును. తరుచుగా రష్యా కొలాసన్ గూడ ప్రశ్నగనే ఫలించినది. ఇది నెపోలియన్—యూరపు విజయ—ను కలవరపరచినది. హిట్లరును కలతజెందించునా?

"మాడర్న్ రెవ్యూ" యందు పై శీర్షికక్రింద విశదపరచిన శ్రీ సుభాషుచంద్రబోసుగారి అమూల్యభావములు, నేడు యూరపు ఖండమును ఆవరించియున్న క్లిష్ట రాజకీయ పరిస్థితులు గమనించుచున్న పత్రికాపాఠకుల రాజకీయ పరిజ్ఞానార్థ మాంధ్రీకరింప బడినవి— శర్మ.

స్టాలిన్

కాని నేటిపరిస్థితులటులలేవు. లెనిన్ మరణము నాట్నికి జరిపి ... నాయకత్వమున సోవియేటు రష్యా కేవలము సోవియేటు సరిహద్దులలో సాంఘ్యవాద—Socialism—నిర్మాణమునందే లీనమైయున్నవి. జర్మని తత్క్షణప్రవేశ మీభావమునకు బలమొసగినది. రష్యా నానాజాతీయ సంఘమునందు చేరినది. నేడీ సమితి ధనికవార్ల ప్రభుత్వాధీనమునందుగలదు, సంరక్షణశాంతి యేకత్వవాదము క్రింద ప్రస్తుత యూరపుపరిస్థితులు చెదరకుండ కాపాడుటకు శక్తికొలది ప్రయత్నించుచున్నది.

యూరపునందు చిచ్చురగుల్కొలుపు శక్తులు వాస్తవమున ఫ్యాసిస్టుయిటలీ, నాజీజర్మనననుట నిశ్చయము. వీనికి ప్రతికూలముగా బ్రిటన్, ఫ్రాంసు, సోవియేటురష్యాలు నిలిచియున్నవి. యూరపుయొక్క అగాధ చదరంగ పలకపై అనంతమగు యెత్తులు యెత్తబడుచున్నవి; దృశ్యములు నానాటికి మారుచున్నవి.

మహాసంగ్రామమునకు పూర్వము "వర్తమానస్థితుల"ను "సమత్వాధిపత్యముల"తో కాపాడబడియుండెను, వర్తమానస్థితుల" సంరక్షణతో యభిరుచిగల యాధిపత్యములు తమలో తాము రహస్య సఖ్యత్వము వేర్పరచుకొనుచు వీరితో చేరుటకు నిరాకరించు 'సబలశత్రువర్గము'ను పరస్పర వైరుధ్యముల కుద్రేకించుచుండిరి. ౧౯౧౯లో స్థాపింపబడిన నానాజాతిసమితియొక్క యుద్దేశమీ రహస్యసఖ్యత్వముల మరియు సమరభూత మంతమొందించుట కనుగుణ్యముగానుండుటకు ప్రపంచ ఆధిపత్యములను రెండు పరస్పర విరోధవర్గములలో విభజింపబడకుండునటుల జేయుటయే యైయుండెను. కానిదీనికి మారు మరొక క్రొత్తపద్ధతి యవలంబింపబడినది. దీనివలన జాతులన్నియు నానాజాతిసమితి యందాసక్తిరప ఒడినవి. వీరందరి "సంరక్షణ, శాంతియేకత్వమున"కు సమిష్టి శాశ్వత నిశ్చితమైనది. నానాజాతిసమితి, దాని నవీనపద్ధతి రెండును తమయుద్దేశము నందసఫలముగా కనబడుచున్నవి. ఇంకను "వర్తమానస్థితుల" సంరక్షణతో చేరనిందని యాధిపత్యములుగలవు. వీనియందలి జపాను, జర్మని నానాజాతిసమితి సభ్యత్వములేదు. అంతర్జాతీయ రాజకీయములందు శక్తివంతమైన అంగముగా గణింపబడుచున్న అమెరికా సంయుక్తరాష్ట్రము దీనియందెప్పుడు సభ్యత్వము బడసియుండలేదు.

[సశేషము]

శాసనసభా సంస్కరణలు

౫౩ గష్తీని రద్దుపరచవలయును

కొన్ని ముఖ్యపత్రికల అభిప్రాయములు

నేడు హైదరాబాదు శాసననిర్మాణసభయందు నిజాంప్రభువుగారి ఫర్మానును అనుసరించి, ప్రకటింపబడిన "సర్ అక్బరుహైదరిగారిప్రకటన" అభ్యుదయసూచకమైయున్నది. ప్రకటననను సరించి కాలాతీతమునుండి కాంక్షించుచున్న కొన్ని రాజ్యాంగతత్వములు యొసగబడునని ప్రజలకు విశ్వాసముగలిగింపబడినది. ఇంతియకాక వాగ్దత్తమొనర్పబడిన రాజ్యాంగసంస్కరణల పర్యవసానము దూరదృష్టిపూరితమైయుండును. అధికారేతరసభ్యునిచే సిద్ధపరుపబడిన నిర్బంధ ప్రాథమికవిద్యా చిత్తుశాసనములవంటి కొన్ని చిత్తుశాసనములు అపియుంచుటనుగూర్చి వివరించుచు తామీ విషయమున ముందడుగువేయ నుద్దేశించుచున్నామని ప్రభుత్వమువారు తెలిపిరి. నిర్బంధవిద్యావిధానము నాచరణలోనికి దెచ్చుటకు విద్యాశాఖ మంత్రులు నొకప్రణాళికను సిద్ధపరచినారనియు, త్వరలోనే జనసామాన్యముముందుంచబడుననియు మాకు తెలుపబడినది. ప్రభుత్వము వారి ఆలోచనయందుగల మరియొకశాసనము "పత్రికాశాసన"ము. ఇది ఆచరణలోనికివచ్చెడిచో ఆధునిక పరిస్థితులయందు అత్యధికాభివృద్ధిగలుగవచ్చును. విద్యాభివృద్ధికి పత్రికలెట్లు లాభదాయకములో ప్రతి దూరదృష్టిగల ప్రభుత్వమును ఒప్పుకొనియేయున్నది. ఇంగితజ్ఞానముగల ప్రతిప్రభుత్వమును లాభదాయకములగు పత్రికలకు సహాయ, సానుభూతినొసగుటకు శక్తివంచనలేకుండ ప్రయత్నించును. నిజాంప్రభుత్వమువారి యీప్రయత్నమునకు మేము స్వాగతమొసగుచున్నాము. ఇందువలన యిదివరకు ప్రభుత్వము పత్రికాస్వాతంత్ర్యముయొక్క ప్రతిభా, ప్రాముఖ్యతలనుగుర్తించలేదని ప్రబలియున్న అపోహలు దూరమగుచున్నవి.

సర్ అక్బర్ హైదరిగారి ప్రకటనయందు విశేషభాగము రాజ్యాంగసంస్కరణలనుగురించి ఆలోచించుటకును, అపిమ్మట ప్రభుత్వమువారికి సూచనలనొసగుటకును, అధికార, అధికారేతర సభ్యులుగల సంఘనిర్మాణమునకు సంబంధించినదైయున్నది. సంఘనిర్మాణము, సూచితషరతులనుగూర్చి కొన్ని అభ్యంతరము లుత్పన్నమగుచున్నవి. సంఘనివేదిక రహస్యముగానుంచవలయును. అనుసూచన ప్రత్యేకముగా గమనించదగినదైయున్నది. ఈనివేదిక జనసామాన్యముముందు మొహరువేయబడిన గ్రంథముగానుంచుటకట్టి కారణమును మాకు గోచరించుటలేదు. ప్రభుత్వమువారు నివేదికను సభ్యులఅభిప్రాయములతో ప్రకటించెదరని నమ్ముచున్నాము. నిజాంప్రభువుగారి యాలోచనయందున్న సమస్యనూతనవర్గసమ్మేళనవిధానము వైప్రజాపాతినిధ్యప్రభుత్వస్థాపనయైయున్నదని, వివిధవర్గముల అభిప్రాయములనుబట్టి విశదమగుచున్నది. సంస్థానమునందలి వివిధవర్గములయొక్క అవసరములను, ఆశయములను తగుసగా తెలిసికొనలాలువట్టిసూచనలను గావించుట సంఘముయొక్క ధర్మమైయున్నది. రాజ్యాంగవ్యవహారములందు ప్రజలు ప్రభుత్వముతో సానుభూతిచూపునట్లేకాకుండ, ఈసానుభూతి ప్రాముఖ్యత, ప్రాధాన్యత వహించునట్టిసూచనలను సంఘమువారు గావించవలయును. నిజాంరాష్ట్రమునందు పౌరుల పౌరులఆశయము యొక్కటేకనుక ఈకార్యనిర్వహణము సులభసాధ్యమైయున్నది. సూచిత సంస్కరణల ముఖ్యాశయములగూడ దీనిని సుస్థిరముగా నుంచుటయునై యున్నది.

— హిందు


నూతనరాజ్యాంగసంస్కరణలనుగూర్చి సూచనలను గావించుటకు సంఘమునకొసగబడిన అధికారములు అపరిమితములుగను, వ్యాప్తములుగను నుండుటచే సంఘమువారు ఉత్కృష్టమైనట్టియు, అనుచితముకైనట్టియు, యెన్నియైనను, అవి యెట్టివైనను సూచనలు గావించవచ్చును.... ప్రధానమంత్రులు తమ యుపన్యాసమునందు విశదపరచినటుల, "ప్రభుత్వమువారు ప్రజలఅవసరములను, ఆశయములను సదాగుర్తించుటకు, మార్గదర్శకమగు రాజ్యాంగవిధానమును నిర్మించుటయే నిజాంప్రభుత్వమువారి ముఖ్యోద్దేశమని మావిశ్వాసము. ప్రజాసామాన్యముచే ఎన్నుకొనబడిన ప్రతినిధులసంఖ్య బాహుళ్యతగలసంస్థల అంగీకారామోదములేనిదే యేశాసనము ఆచరణలోనికి దేజాలనట్టి సంస్థను నిర్మించుటవల్లనే ఈయాశయము సిద్ధించును.

రాష్ట్ర జనసామాన్యముయొక్క అభిప్రాయములు ౫౩ వసంఖ్యగల గష్తీవలన అరికట్టబడుచున్నదనువిషయము ప్రభుత్వమువారికి సంపూర్ణముగా తెలిసియేయుండును. రాష్ట్రమునందు సంస్కరణలు అవసరమగువాంఛ ఎంత సుదృఢమగుచుండునో, అంతియే హైదరాబాదు జాతీయవాదులు ఈగష్తీవలన తమనుగల వాగ్బంధనమును గ్రహింపగలుగుచున్నారు. నిజమేమన, ఏజాతికైనను వాక్స్వాతంత్ర్యము యుండుట రాజ్యాంగసంస్కరణల సంస్థాపనకు ముఖ్యమైయున్నది. ప్రభుత్వమువారు ప్రజలఅవసరములను, ఆశయములను గ్రహించుటకు రాజ్యాంగసంస్కరణలను ప్రవేశపెట్టనుద్దేశించియున్న యీసమయమున హైదరాబాదుజాతీయవాదులందరును ఈఅభిప్రాయప్రకటనతోడ్తోడుతనే ౫౩ వ గష్తీని రద్దుచేయుచును ప్రకటనగావించెదరని ఆశించుచుండిరి. ఇట్లు జరిగియుండెడిచో ప్రభుత్వమువారి సంస్కరణసూచనలకు నిస్సందేహముగా సుస్వాగతమొసగుటకు అనువగు వాతావరణ మేర్పడుచుండెననుట నిశ్చయమే. ఇప్పటికైనను, సంఘముయొక్క కార్యకలాపము ప్రారంభముకాకపూర్వము ప్రజలకు వాక్స్వాతంత్ర్యము ప్రసాదింపబడెడిచో జనసామాన్యసహాయము, సంఘమువారు అధికముగాపొందజాలెదరు.

ఎన్నియో నిర్బంధములు మోపబడియున్నప్పటికి ౫౩ గష్తీకివ్యతిరేకముగా జనసామాన్యము తమఅభిప్రాయమును ప్రకటించినది. ప్రభుత్వమువారీ అభిప్రాయములను స్పష్టముగా గ్రహించియున్నరనియే మా విశ్వాసము ప్రజలను, ప్రభుత్వమును మధ్య పరస్పర సహకారమును పెంపొందింపజేయవలయును అను ముఖ్యాశయముతో ప్రధానమంత్రులును, వారికార్యవర్గమువారును ఆంగీకరించినప్పుడు యీప్రశంసనీయమగునట్టియు, ఉత్కృష్టమైనట్టియు కార్యము ౫౩ వ గష్తీ నెత్తివేయుటతో ప్రారంభించవలయును. మొదటికార్యమిదియే నొ

హైదరాబాదు జాతీయవాదులకుగూడ కవిషయము స్పష్టముగా చెప్పవలసియున్నది ఏ వర్గమునందును న్యాయమగునట్టియు, ఏకాశయపూరితమగునట్టియు, ఏకగ్రీవాభిప్రాయప్రకటన గావించుటకు వీలులేదు. రాష్ట్రీయ సమస్యలను కొందరువ్యక్తులో లేక కొన్ని చిన్నవర్గములో ఆలోచించుచున్నవి. కాని జనసామాన్యాభిప్రాయమును ప్రకటించునట్టి శక్తివంతమగు కేంద్రసంస్థ యేదియులేదు. కావున యిట్టి కేంద్రసంస్థయొక్కనిర్మాణము ముఖ్యమైయున్నది

— పయాం



ప్రేమ పరిణామము

"ప్రవగడ"

మిర్జాను చూస్తే నాకు మొదటినుంచీ చాలా ఆదరం. నిరాడంబరమైన అతని డ్రెస్సూ సస్నేహమైన అతనిమాటలూ చూస్తే నాకు చాలా ఇష్టంగాఉండేది. ఏవిషయాన్ని గురించి మాట్లాడుతున్నా అతను భావపూరితంగా ఉండేదికాని ఉత్త చెత్తగా ఉండేదికాదు. మహమ్మదీయుల్లో సాధారణంగా కనుపించే అమర్త్యం బహాయీ మిర్జావద్ద కనుపించేది కాదు. అన్నిటికంటె ముఖ్యవిషయ మేమంటే మిర్జా నా సహపాఠి. మాఇద్దరికీ ఎం.ఎస్.సి. లాస్టుఇయరిప్పుడు. మిర్జాకు నాకంటె రెండేళ్లెక్కువ ఉన్నాయనుకుంటాను. సాయంకాలమప్పుడు మేమిద్దరం కలిసి పబ్లిక్‌గార్డెన్లోకన్నా వెళ్లి చదువుకుంటుండేవాళ్లం.

ఆదివారం ఇవ్వాళ నాన్నగారికి కోర్టులేదు గదిలోపడుకొని నిద్రపోతూ ఉన్నారు. నేను హాల్లో యీజీచైరులో పడుకొని కెమిస్ట్రీ బుక్కొకటి చూచుకుంటూ ఉన్నాను. కొద్దిగా తలనొప్పిగాఉంది. తల ఎత్తి గడియారంవైపు చూచాను. నాలుగు కావస్తూ ఉంది. పుస్తకం కుర్చీ చేతిమీద పెట్టి ఏదో ఆలోచిస్తూ పడుకున్నాను. "కంపా" లోపలినుండి మాఅమ్మ పిలిచింది. ఒవల్టీను అక్కడికి తీసుకరానా? లోపలికివస్తావా?" "లోపలికి వస్తాలే నాన్నగారు లేచారా" అంటూ లేచివెళ్లాను లోపలికి

నాన్నగారు బారిష్టరు పరీక్షకు ఇంగ్లండు వెళ్లివచ్చారు కనుక సివిలిజేషన్ కేమీ తక్కువ ఉండదు ఇంట్లో. అయినప్పటికి రెలిజన్ అంటే చాలా పట్టుదల వారికి. హిందూ మతంలో కొన్నిలోపాలున్నాయని ఒప్పుకోకపోవరు కాని ఆ చిన్నలోపాలను సంస్కరించేస్తే హిందూమతమంత గొప్ప మతమింకొకటి లేదని తరచుగా అంటూఉంటారు. దానికి తగినట్లే అమ్మకూడ మరీ ప్రాచీనపుమనిషి కాదు. ఆమెకు ఇంగ్లీషు బాగా రాకపోయినా తెలుగు బాగా చదువుకుంది. తెలుగు లైబ్రరీఅంతా రెండుసార్లు తిరుగవేసింది, వివిధదేశ మతాలను రాజకీయాలను ఆర్థికాలనూ గూర్చి చాలాగ్రంథాలు చదివింది. సైన్సుకూడ చాలా భాగం తెలుగులోనే చదివింది ఇప్పటికికూడ కొత్తపుస్తక మేమున్నా పబ్లిషు అయిందంటే చాలు దాన్ని ముందామె చూడవలసిందే. స్త్రీ స్వాతంత్ర్యం విషయంలో నాన్న గారికి అమ్మగారికి చాలాసార్లు తర్కవితర్కాలు జరుగుతూ ఉంటాయి. మగవాళ్లు ఎంతమంచి వాళ్లైనా స్త్రీలకు ప్రత్యేకపుటాస్తి ఏమీలేకపోతే పూర్తిగా స్వతంత్రం ఉండదని అమ్మ తరచుగా అంటుంటుంది. ఆడవాళ్లలో బ్రహ్మచారిణులుగా చాలామంది ఉండాలని అమ్మఉద్దేశ్యం. ఐతే నాన్నగారికి బ్రహ్మచర్యం అంటే కేవలం అయిష్టం ఆడవాళ్లకే నిగ్రహశక్తి సహనం ఎక్కువని ఆమె వాదం ఆక్కడ విషమావస్థ ఏమిటంటే వాళ్లకు ఇద్దరు ఆడపిల్లలు కనుక ఉన్నట్లయితే చెరిఒకర్ని ఆదర్శకంగా పెంచుకొచ్చే వాళ్లు. ఇప్పుడు నేనొక్కదాన్నే అయిపోయినానుకనుక ఇద్దరిఇష్టాల ననుసరించి వస్తోంది నాపాలని ఈవాదనలన్నీ.

డైనింగుటేబిలువద్ద నాన్నగారు కనిపెట్టుకొని కూర్చున్నారు నేనుకూడ ఒకకుర్చీ దగ్గిరకు లాక్కొని కూర్చున్నాను. "ఫాల్గుణ మాసంలోనే ఇంతఎండలు మండిపోతున్నాయి" అంటూ అమ్మ కొన్ని "బిస్కట్స్" ఓట్సు ఉన్న ప్లేటు బల్లమీద పెట్టి ఇంకొక కుర్చీలో కూర్చున్నది. మేమిద్దరం చెరి ఒక బిస్కటూ తీసుకొని తింటూఉన్నాం. ఓవల్టీనులో ఐసువేసి ముగ్గురికీ మూడుకప్పులు బల్లమీద పెట్టింది అమ్మ వాకిట్లో సైకిల్ బెల్ మ్రోగింది "మిస్ కంపా లత ఉన్నదా ఇంట్లో" అధ్వని నాకు చిరపరిచితమే "హల్లో, మిష్టరు మిర్జా" అంటూ లేచాను చిరునవ్వులు కొలకిందపడుతూ. "ఎవరమ్మాయీ అతను" అన్నారు నాన్నగారు "నా క్లాస్ మేటండీ. డాక్టరు ఉస్మాన్ మిర్జా గారి కొడుకు" "ఉస్మాన్ మిర్జా గారి అబ్బాయా లోపలికి" ఉస్మాన్ మిర్జా గారికీ నాన్నగారికీ ఎక్కువస్నేహంలేదు కాని ఇద్దరూ కార్పొరేషన్ మెంబర్లే అవటంచేత పరిచయం మాత్రమున్నది. నేనువెళ్లి మిర్జాను లోపలికి తీసుకవచ్చాను. అమ్మ ఇంకొకకప్పులో ఓవల్ టీను వేసి కలిపింది. మాఇంట్లో ఇంత సోషల్ గా ఉండటం చూచి మిర్జా చాలా సంతోషించాడు. అందరం ఓట్స్ తినటం మొదలుపెట్టాం.

"ఇవ్వాళ్ల టాకీలో చాలా మంచిఫిలుముందటే" అన్నాడు మిర్జా ఓవల్ టీను తీసుకుంటూ

"వెళ్లుతావా ఏమిటి"

"నీవుకూడ వస్తావా"

"బాగా ఉంటే మా అమ్మనుకూడ తీసుకవస్తాను"

అమ్మ తల ఎగురవేసింది. నాన్నగారు అడ్డు చెప్పలేదు. తరువాత కాలేజీలో సంగతులు చాలా మాట్లాడుకున్నాం ఇంగ్లీషులో, నాన్న గారు సరదాగా వింటూ ఉన్నారు. అమ్మ మిర్జావైపు నావైపుచూస్తూ ఓవల్టీను త్రాగడం ముగించింది. అందరం లేచాం. మిర్జాను పంపించడానికి నేనుకూడ వాకిట్లోకి వెళ్లుతూ ఉన్నాను. "తురకవాళ్ల పిల్లవాడా ఏమిటి ఇతను" అనుక వినపడ్డది అమ్మ అంటూవుంటే "లేకపోతే కంపా ఇతనూ ఈదూజాదూను." నాన్నగారేమి అన్నట్టు లేదు.

౨

అరింటికల్లా వచ్చాడు మిర్జాపుల్ ఖాదీ డ్రెస్‌లోనే అసలు వాళ్ల కుటుంబమంతా మావలెనే ఎక్కువ ఖాదీ వాడుతారు. నేనూ అమ్మాకూడ ఖద్దరుచీరలే కట్టుకున్నాం, ముగ్గురం బయలుదేరాం కారులో,

టాకీస్ అంటే సినిమాలంత వినుగుప్పుట్టలేదు గనుక మనవాళ్లతో చాలాభాగం వాళంతా వింటే ఉంది. మేమువెళ్లి రిజర్వుడు బాక్సులో కూర్చున్నాము. కథ లవు ఆఫ్ ఇంగ్లాండు. అమ్మకు వాళ్ల ఆడవాళ్ల స్వాతంత్ర్యంచూస్తేచాలా సంతోషం. ఆమెకు తెలియనప్పుడెల్ల కథ చెప్పుతూ ఉండేదాన్ని. "మిస్ జోసఫన్" సందర్భానుసారంగా చూపించిన ధైర్యం సాహసం నటనాకౌశలంచూచి అమ్మ చాలాముగ్ధురాలయిపోయింది

"జానిస్"కు జానికి ఒకజన్ని ప్రేమిస్తూ కొద్దికాలంల్లోనే వదలివెయ్యడం మళ్లీ ఇంకొకణ్ణి ప్రేమించడం చూచి చాలావిసుక్కున్నది. మొత్తంమీద యాక్టర్లంతా బాగానే ఉన్నారు. కథ చాలాపెద్దది పదకొండురీల్సు ఉన్నాయి. ఆట పూర్తిఅయ్యేటప్పటికి పదకొండున్నర అయింది ....కారుచప్పుడువిని నాన్నగారు బయటకువచ్చి "ఇంతసేపువున్నారేం? దోవలో ఎక్కడన్నా కారు చెడిపోయిందా ఏమి" అన్నారు. "లేదండీ చాలా పెద్దఫిలుం" అంటూ మిర్జా కిందికిదిగాడు. "అంతేకానా" అన్నారుచిరునవ్వుతో నాన్నగారు "చాలాపొద్దుపోయింది. పోనీ ఈపూటకు ఇక్కడ భోంచేసివెళ్లు". మిర్జా తెలుగుబాగా మాట్లాడగలడు "ఎందుకులెండి. త్వరలోనే వెళ్లగలను సైకిలుందిగా" అన్నాడు. నేనుకూడ దగ్గిరకువెళ్లి "ఉండరాదూ సరదాగా అందరంభోంచేద్దాం" అన్నాను. నాన్న గారుకూడ ప్రెస్ చేశారు. చివరకు మాట తీసివేయలేక పోయినాడు మిర్జా. అపూట కందరం కలిసి భోంచేశాము. తరువాత నాన్నగారు డ్రైవరును పిలిచి మిర్జాను కారులో ఇంటివద్ద దిగబెట్టి రమ్మనిచెప్పారు.

౩.

బెడింగురూములోకివెళ్లి పడుకున్నాను కాని వేళ తప్పిపోవటంవల్ల వెంటనే నిద్రపట్టలేదు. చాలాసేపటివరకు సినిమాలోసంగతులే ఆలోచిస్తూ పడుకున్నాను. ఎప్పుడో నాకు తెలియకుండానే నిద్రపట్టిందికాని గాఢమైన నిద్రకాదు. కలతగాఉంది. అందులో ఒక గమ్మత్తయిన కల * *

చాలా వేగంగా పోతున్నది "ఎయిరోప్లేన్", అందులో నేను మిర్జా ఇద్దరమేఉన్నాం. నడిపేవాడెవ్వడూ కూడలేడు. కాని మాఇద్దరిలో నెవ్వరమూ నడపడంలేదు. కొంతసేపటికి దానంతట అదే ఒకచోట ఆగింది. ఇద్దరం కిందికిదిగి చూచాం. అది ఒక కొండలమీది వనప్రదేశం. చాలా ఎత్తుగాఉన్న కొండశిఖరాలు సాయంకాలపు సూర్యకిరణాలుపడి మెరుస్తూ ఉన్నాయి. విశాలమైన పచ్చికబయళ్లలో గడ్డిపూలు మృదుపవనానకు కొట్టుతూ ఉన్నాయి. దణదణమని శబ్దం చేస్తూ సన్న నిప్పిల్లకాలువలు గుండ్రాళ్లమీద తాచుపాముల్లాగా పరుగెత్తుతున్నాయి. ఎటువైపుచూచినా స్వాభావికమైన ప్రకృతి సౌదర్యం ముంచివేసింది మమ్మల్ని. నేనుఒక్కసారి ఆదంతా చుట్టివచ్చాను. అంతటితో చాలా అలిసిపోయినాను. వెంటనే అక్కడున్న ఒక తెల్లని కొండరాతిమీద కూర్చున్నాను. "ఇదంతా ఎప్పుడుచూడని తమాషా కొత్తచోటే ఒకవుకా కైలాసపర్వతమేమో" అని ఆలోచిస్తున్నాను నేను. వెనుకనుంచి మిర్జావచ్చి తన రెండు చేతుల్లోను మెడచుట్టివేసి "కంపా" అని తనవైపుకి త్రిప్పుకుని నానుదుటిమీద ముద్దుపెట్టుకున్నాడు. నాకుకొంచెము సంకోచమువేసింది మిర్జాను అవతలకు నెట్టివేయవలెననుకున్నాను. కాని చెప్పడానికి వీల్లేని ఒక శక్తిలాటి దేదో నన్ను అతనిలోకి నెట్టుతున్న టనిపించింది. సంకోచిస్తూనే నేనుకూడ అనుంద్రని మృదువైనచేతుల్ని గట్టిగాపట్టుకొని అపలుచగా నుండే చెంపమీద ఒకచిన్న ముద్దుపెట్టుకున్నాను. "చూడు, కంపా! ఇటుచూడు; అలా సంకోచిస్తావేం? ఎన్నాళ్లనించో నీవు నాదానివైపోవాలని విపరీతమైన ఆశపెట్టుకుని ఉన్నాను. నీకు నాకు మధ్య ఏడుసముద్రాలు అడ్డంగాఉన్నా గడిచేసి నిన్ను నాదాన్నిగా చేసుకోగలను ఆట్లాంటినీ మతమాదిరచ్చేరి అడ్డం" ఆ మెరిసే పెద్ద కోలకండ్లల్లో నీళ్లు తిరుగుతున్నట్టనిపించిందినాకు. ఎలా మాటలాడాలో తెలీలేదు ఇంకా మిర్జాను గ[illegible]కున్నాను. నాకు చైతన్యం లేనట్టనిపించింది. మిర్జాలో విలీనమై పోయినాను * *

కిటికీలోనుంచి వానజల్లువచ్చి పడుతున్నది. ఉలిక్కిపడి లేచాను. బయట దణదణమని వాన కురుస్తున్నది. పటాలున కిటికీ తలుపులుమూసివేసి కండ్లను నులుముకుంటూ పక్కమీద కూర్చున్నాను. ఇంతవరకూ జరిగిందంతా "కల"ని తెలుసుకునేటప్పటికి నాకెట్లాగో అనిపించింది. కొంచెం మంచినీళ్లుతాగి దీపంకొద్దిగా ఎక్కించి మళ్లీపరుపుమీద పడుకున్నాను. కలంతా కలెక్షన్ చేసుకుంటే మళ్లీ ఆకల పూర్తయితే బాగుండు ననిపించింది. కళ్లుమూసుకొని పడుకున్నాను. కల మళ్లీరాలేదు గాని కొద్దిసేపటిలోనే మంచినిద్ర పట్టిపోయింది.

౪.

మిర్జా సైకిలు మాఇంట్లోనే ఉందికాదూ పదింటికల్లా వచ్చాడు. నేను అంతా తయారయి అతనికోసమే చూస్తూఉన్నాను. "మిస్ కంపా" పిలిచాడు వాకిట్లోనుంచి. ఫ్లూట్ వాయిస్‌లాగా సోకింది అధ్వని నాకు. చరచర వాకిట్లోకివెళ్లి షేక్ హ్యాండుఇచ్చి లోపలికి తీసుకవచ్చాను. మిర్జానుచూస్తే రోజూలాగా లేదు ఇవ్వాళ. షేక్ హ్యాండు ఇచ్చేటప్పుడు రాత్రి కల్లో ఆచేతిని గుండెల కదుముకున్న సంగతి జ్ఞాపకానికివచ్చి నా చెయ్యంతా కంపించిపోయింది. హృదయంకూడ ప్రతిధ్వనించింది కాబోలు. మిర్జా నాముఖంవేపుకి తేరిపారచూచి "ఆదేమిటి కంపా! ముఖమంతా అట్లా వాడిపోయిందేం" అన్నాడు అతని కాగోడవంతా ఏంతెలుసు పాపం. నేనుసరియైన సమాధానమేమి చెప్పలేదు. ఏదోమాటల్లో త్రోసివేశాను. డ్రైవరు కారుతీసుకువచ్చాడు "ఈపూటకి కారులోపోదాం లే ఇద్దరమూను. సాయంకాలం తీసుకపోదువుకాని నీ బైకు" అన్నాను. మిర్జా సరేనన్నాడు.

మమ్మల్ని దింపివచ్చి నాన్నగారిని కోర్టుకు తీసికెళ్లాలి గనుక చాలాత్వరగా పోతూఉన్నది కారు. అంతకంటె వేగంగా పనిచేస్తూ ఉన్నది నామెదడు. కలలోని వనప్రదేశమంతా ఒకసారి చుట్టివచ్చింది. "కంపా" అని నా ముఖం దగ్గిరముఖం చేర్చేటప్పుడు మిర్జా ముఖం ప్రేమావేశంచేత గులాబీరంగెక్కి ఎంత మనోహరంగా కనుపించిందో తలుచుకునేటప్పటికి సంభ్రమంతో నిండిపోయినాను. ఇప్పుడుకూడ అట్లాగేఉందా అతనిముఖం? తలఎత్తిచూచాను అతనివైపు. ఆ మెరిసేకండ్లు విశాలంగా తెరచి ఆలోచిస్తున్నాడు గంభీరంగా ఏమిటో "మిర్జా" అనిపిలిచాను. "ఏం" అన్నాడు నావైపుతిరిగి. ఎందుకుపిలిచానో నాకే తెలీదు. కాని ఏదోఒకటి చెప్పాలెగా "ఏమిటో ఆలోచిస్తున్నావు." "నేనా? నీవింతసేపూ మాట్లాడకుండా ఏం ఆలోచిస్తున్నావా అని ఆలోచిస్తున్నాను" అన్నాడు మిర్జా. నాకునవ్వువచ్చింది. "రాత్రి నీవు చేసినగమ్మత్తును ఆలోచిస్తున్నాను" అన్నాను నవ్వుతోనే. మిర్జా తెల్లబోయినాడు "గమ్మత్తు చేశానా నేనురాత్రి ఏమిగమ్మత్తు" అని అడిగాడు. కాలేజీదగ్గరకు వచ్చింది. "ఇప్పుడు టైం లేదుగా సాయంకాలం చెప్పుతాలే" అని కదిపచ్చాను.

౫.

కాలేజీ వదిలిపెట్టంగానే క్వీను గార్డెన్ లోకి వెళ్ళాం నీటి గొట్టాలలోనుంచి పూలవాన కురుస్తున్నది. అక్కడనే సున్నంతోకట్టిన సీట్లు ఉంటే, దానిమీద కూర్చున్నాం. పైన ఆకాశం చాలా మనోహరంగా కనుపడుతూ ఉన్నది. అహా! ఆమేఘాలు ఎంతవిచిత్రంగా ఉన్నాయి. నిగనిగలాడుతూ నీలంగా మెరిసే ఆకాశం కిందిగా ఎన్నిమనోహరమైన దృశ్యాలు చిత్రింపబడ్డాయి. తెల్లగా నురుగులుగ్రక్కుతూ ఒకదానిమీద ఒకటి విరుచుకుపడే సముద్ర తరంగాలలాగు కొన్ని మేఘాలు, విచిత్రమైన జీవజంతువులవలె కొన్ని మేఘాలు, గబా, గబా, పరుగెత్తుతూ ఒకదానొకటి నెట్టుకుంటూ ఇదివరకటి ఆకారాలుమారి కొత్త ఆకారాలు తెచ్చుకుంటూ, కొన్ని మేఘాలు నల్లగా భయంకరంగా కొండశిఖరాలవలె, కొన్ని మేఘాలు వాటిసొత్తమీద బంగారుపూతవలె, కొన్నిమేఘాలు అబ్బబ్బ ఎంతనిచెప్పగలం ఒకరంగా? ఒకతీరా? అప్పటి ఆ ఆకాశాన్ని ఉన్న దున్నట్టుగా ఏవిఖ్యాతిం చిత్రకారుడైనా చిత్రింపగలడా? ఏ సుప్రసిద్ధకవైనా వర్ణించగలడా?

అకస్మాకంగా మిర్జా నావీపుమీద తట్టి, "అన్నట్టు కంపా ఇందాక నేనేదో మ్యాజిక్ చేశానన్నావు కాదూ! ఇప్పుడు చెప్పుతావా?" అన్నాడు. మళ్లీ రాత్రిసంగతి జ్ఞాపకమొచ్చేటప్పటికి ఒళ్లంతా పులకరించి పోయింది. కాని మిర్జాతో ఏంచెప్పాలె, ఏదోమాటల్లో త్రోసివేద్దామనుకున్నాను. మాట వినిపించుకోనట్లు అప్పుడే బుర్రుమంటూ పైనపోతున్న ఎయిరోప్లేన్ వైపు చూపుతూ "చూడు మనకో సొంత విమానముంటే ఇద్దరంకలిసి ఏ క్కాలా పహాన్ టెన్స్ లోకివెళ్లి చూచి రావచ్చునుగదా" మిర్జాకు నవ్వువచ్చింది ఏమిటి ఆట్లా మాట్లాడుతున్నావు ఇవ్వాళ కైలాసాలమీదికి హిమాలయాస్ మీదికి పోతున్నదేం బుద్ధి. నాక్కూడ నవ్వువచ్చింది నేను చెప్పింది పిచ్చి సమాధానమనుకున్నాను అంతటితో. అసంగతి వదిలిపెట్టి జనరల్ గా ఏమైనా మాట్లాడాలనుకున్నాను. ఏమీ పాలుపోక మతాన్నిగురించి మొదలుపెట్టాను. "ఐతే మిర్జా "ఐడల్ వర్షిప్" అంటే మీకు పనికిరాదుగదా! అంతకాడికి నమాజు చేయడానికి మసీదులో కెళ్లటం ఎందుకు. అది కూడ టైం ప్రకారం అంతా ఒకచోటకూడి చెయ్యాలని ఎందుకు. ఎవరిఇష్టం వచ్చినప్పుడు ఎక్కడపడితే అక్కడ చేసుకోకూడదూ."

"మాకు కంపా నీకివ్వాళ మతం పిచ్చిపట్టిందే ఏమిపనిపాటలేక అనెంప్లాయ్ మెంటు డిపార్టుమెంటులో తిరిగేరకమంతా తినికూర్చొని, వాళ్లమతాన్ని వీళ్లమతాన్ని ఎక్కిరిస్తూకూచుంటారు. వాళ్లలా ఏడిస్తే మనకేం కావాలి మంచిఆదర్శాలు ఎవరిమతంలో ఉన్నా మనంతీసుకుందాం లోకమాన్యతిలకు తన "ఆర్కిటిక్ హోమ్ ఇన్ ది వేదాస్" అనేపుస్తకంలో వేదులేదనిన్ని అందరి మతగ్రంథాల్లోను వేదుడ నిషన్నింపబడ్డది సూర్యదేవనిన్ని వ్రాశాడు కాదూ. ఇప్పుడు ప్రతివాళ్ళు ఏపనైనా ధైర్యంలో చేశారంటే దానికిమతం అడ్డమేరాదు. పోనీ కాని మాఫాదరు ఇంత రిఫార్మరుకదా మారిలిజన్ వప్పుకుంటుందా? నీకిన్నాళ్లదాకా మ్యారేజి చెయ్యకుండా చదువుగిదువు చెప్పిస్తుంటే మిబ్రాహ్మిన్స్ంతా ఏం పూసుకున్నారో లేదా!"

"ఉత్తుత్తగ చేసేదేముందిలే. ఇక వాళ్లచేతుల్లోవుంది సోషల్ బాయ్ కాట్ దానికైనా సిటీసులో ఎక్కువభయంలేదు. ఐనా ఇప్పుడు పెద్దవాళ్లైనా చదువుకేమీ అభ్యంతరం పెట్టరు సామాన్యంగా. ఎందుకంటే వేదకాలంలో గార్గి, మైత్రేయి, సులభ, దేవహూతి మొదలైనవాళ్లంతా బాగా చదువుకొని మొగవాళ్లతో తర్కాలు చేసుండేవాళ్లు. తరువాత పురాణకాలంలోకూడ ఆడవాళ్లల్లో చదువురానివాళ్లు లేరు. రామాయణం తెలుసుకదా నీకు అందులో సీతఉండే అవిడ ఒకలెటర్ వ్రాసింది సముద్రానికి అడివిలోనున్నప్పుడు. ఏమైనా కొన్ని ఆటసామానులు పంపమని అడిగికాకికాలికికట్టి పంపిందిట. తరువాత శకుంతలకూడ తామరాకుమీద వ్రాస్తుంది ఒకఉత్తరం. దీన్నిబట్టి ఏమితెలుసుందంటే పురాణకాలంలోకూడా చదువువిషయంలో ఆడవాళ్లని మగవాళ్లనిభేదం ఉండేదికాదు."

"ఐతేనివిప్పుడు టెన్నిసుకోర్టులో జాయిన్ ఐనావుకదా ఆడవాళ్లు టెన్నిసాడటమేమిటని మీవాళ్లు ఎగతాళిచెయ్యరు!"

"చేసారుసంగతి తెలీక. టెన్నిసుకూడ పురాణకాలంలో ఉన్నట్టు ఎగ్జాంపిల్సుఉన్నాయి కేవలం టెన్నిస్సే కాకపోయినా ఇట్లాంటిదే కందుకఖేలనమని ఒకఆట ఆడవాళ్లు మగవాళ్లుకూడ ఆడుతుండేవాళ్లు. ఇంకోవిశేషమేమిటంటే అప్పటివాళ్లంతా గోల్డెన్ బాల్సుతో ఆడేవాళ్లట, మరి అది కొట్టితే పైకిలేవడానికి గాలిసెలా పంపేవాళ్లో దానిలోకి. ఆట్లాంటివింతలోనే సీత, పాండవులు, కృష్ణుడు మొదలైనవాళ్లంతా ఆడుకునేవాళ్లని పురాణాల్లోఉంది. తరువాత కాళిదాసు టైముల్లోకూడ ఆడవాళ్లు బంతాట ఆడేవాళ్లని అతను చేసిన ఒక వర్ణనవల్ల తెలుస్తుంది. కనుకకొంతమంది ఫాదరులు వప్పుకోకపోయినా నేను టెన్నిసు ఆడుకోవడం హిందూమతానికి విరుద్ధం కాదని చెప్పగలను."

మిర్జా నా ఉపన్యాసం వినేప్పుడు కళ్లల్లో నవ్వు తొణుకుతూ వున్నది. ఇంకేదో ప్రశ్న వెయ్యాలని వెయ్యాలావద్దా అని ఆలోచిస్తున్నట్టు కనబడ్డాడు. ఒక్కక్షణమునుండి "సరేకాని కంపా మరి ఇప్పుడుమీలో పెద్దవాళ్లు పనికిరాదంటారే అన్నికులాలవాళ్లఇంట్లో కలిసిభోంచెయ్యడం, ఎవర్నిపడితే వాళ్లని పెళ్లి చేసుకోవడంకూడ మీపురాణాల్లో ఉన్నాయంటావా ఏమిటి" అన్నాడునవ్వుతో.

"ఉన్నాయనే చెప్పాల్సి వస్తుంది. సామాన్యంగా పురోహితులంతాబ్రాహ్మణులైఉండేవాళ్లుకాని వాళ్లంతా రాజుల ఇళ్లల్లో భోంచేశేవాళ్లేకనుక భోజనాల్లో పట్టింపులేదని తెలుసుంది. తరువాత కొంతమంది రిషీస్ రాజకూతుర్లని పెళ్లిచేసుకున్నారు కానివాళ్ల బ్రాహ్మణత్వం పోలేదు. దేవయానిలాటే బ్రాహ్మణస్త్రీ రాజును పెండ్లిచేసుకుంది. తరువాత చంద్రగుప్తుడు గ్రీకుగర్లును పెండ్లిచేసుకున్నాడు కాని వాళ్లకు మెక్కడికిపోలేదు. కనుకవేరేకులాలవాళ్లలో పెండ్లిండ్లుకూడా పూర్వమే ఉండేవని తోస్తుంది."

మిర్జా నాభుజంమీద చెయ్యివేసి నిమురుతూ "కంపా యం. ఎస్. సి. చదువుతూకూడ ఈ పురాణాలన్నీ ఎప్పుడుచదివావు. నిజంచెప్పుతున్నాను, మా మతాన్నిగురించి నాకు ఇప్పటికీ పూర్తిగా తెలీదు. నీవు ముందు ముందుగొప్ప ఎగ్జాంపులరీ లేడీవౌతావని తోస్తుంది. చీకటిపడ్డది. లే, ఇంటికిపోదాం" అన్నాడు.

౬

మర్నాటినుండి మిర్జాముఖం ఆశాపూరితంగా కనుపించేది. ఇదివరకు ఎప్పుడుచూచినా ఏదో గంభీరంగా ఆలోచిస్తూ ఉండేవాడు. కాని ఇప్పుడుమాత్రం బాగాసరదాగా ఉత్సాహంగా మాట్లాడ్డం మొదలుపెట్టాడు. మా ఇంటికికూడ మునుపటికంటె ఎక్కువగా వస్తూఉండేవాడు. ఒకరోజు నాన్నగారు మిర్జాను చూచి "రోజూ సైకిల్ మీదనే వెళ్లుతావా కాలేజీకి" అని అడిగారు "లేదండీ కాలేజీ వేళకు మా నాన్నగారికారు ఎప్పుడు ఖాళీగా ఉండదు, ఎవరైనా పేషెంట్సును చూడ్డానికి వెళ్లుతుంటారు." అన్నాడు మిర్జా. "అలాగైతే రోజూ కాలేజీకి వెళ్ళేటప్పుడు ఇక్కడికివచ్చి కంపా నీపూకలిసి వెళ్లుతూ ఉండండికారులో" మిర్జా అభ్యంతరమేమీ చెప్పలేదు, మరునాటినుంచీ అలాగే జరుగుతూఉండేది. నేను మిర్జాను ప్రేమించటం నాన్నగారికి యిష్టంగా లేకపోవుటేగాక వారి ఉద్దేశ్యంకూడా అదే యైయుంటుందని కనుక్కోగలిగాను. అప్పటినుండి మాప్రేమ అనర్గళంగ వృద్ధిపొందుతూ వచ్చింది. మిర్జాకూడ నన్ను గాఢంగా ప్రేమించుచున్నాడని తరువాత కనుక్కున్నాను.

పరీక్షలయిపోయినవి. కాలేజీకి శలవులు ఇచ్చినారు. ఇప్పుడుకూడ మిర్జా నేను కలిసి తరచుగా [illegible] చేస్తుంటాము.

ఒకనాడు మధ్యాన్నం నాలుగుకావస్తు ఉంది. ఇంకా చాలా వేడిగానేఉన్నది. నేను నాగదిలోనే సోఫామీద మేలుకొనే పడుకొని ఉన్నాను. ఎలక్ట్రిక్ ఫ్యాన్ తిరుగుతూఉంటే కొన్ని గాలి ఆడుతూ ఉన్నది...ఒకప్లేట్ ఐస్ క్రీమ్ టీ తీసుకవచ్చి బాయ్ టేబిల్ మీదపెట్టి వెళ్ళాడు. నేనులేచి టీస్పూనుతో ఐస్ క్రీంతీసుకుని నోట్లోవేసుకుంటూ ఉన్నాను. ఇంతలో మిర్జా గబాగబా తలుపునెట్టుకొని లోపలి కొచ్చాడు. ముఖమంతా చాలా కందిపోయింది మనిషిచాలా ఆత్రంగా కనుపడుతూఉన్నాడు నేను వెంటనే చెయ్యిపట్టుకొని సోఫామీద కూర్చోపెట్టి "ఇదేం ఇంతఆదుర్దాగా ఉన్నావేం. ముందు టీతాగు కొంతకాంతి పడుతుంది" అన్నాను. నాకుకూడ ఆత్రం నిండివచ్చింది "అక్కడలేదు ఇంటిదగ్గర టీతాగేవచ్చాను" అంటూ జేబులోకర్చీఫ్ తీసుకుని ముఖమంతా తుడుచుకుంటూ "సరేకాని కంపా ఇటుచూడు ఇవ్వాళ పెద్దచిక్కు వచ్చింది నీకేమి ఒకసారి యస్ ఇస్తావో అడుగుదామని వచ్చాను" "ఏమిటది" అన్నాను ఆత్రంతో "విధానంగా విను, మా కుకొంచెం దూరంబంధువున్నాడు ఆఫీసుహాల్స్‌న్ అని, ఆయనకో కూతురుందిట ఆపిల్లను నాకిచ్చి మ్యారేజి చేస్తానని మా ఫాదరుతో చెప్పుతున్నాడు, ఆయన వప్పుకునేటట్లే ఉన్నాడు. అందుకని నాకేమితోచక నీదగ్గిరకివచ్చాను"

"ఎంతపిచ్చివాడివి మిర్జా నీవు. మీఫాదరుతో నాకిపెండ్లికద్దని చెప్పితే తెలిపొయ్యేకాదా! ఇంత ఆదుర్దాగా నాతో చెప్పడానికి వచ్చావేందుకు"

"అది చెప్పటానికి వీలుంటే కష్టంలేదు అని అడిగితే నీసంగతి చెప్పాలిసి వస్తుంది. ఇంతా మావాళ్లంతా వప్పుకున్నతర్వాత మీఫాదరుగారు మన మ్యారేజి ఇష్టంలేకపోతే అప్పుడుమళ్లీ కష్టంగాఉంటుంది, అందుకని నీవిడియా మీఫాదరుగారికియా తెలిసివుంటే ఇకమావాళ్లని ధైర్యంగా వప్పించవచ్చు."

నేను వెంటనే మిర్జాను నాన్నగారి వద్దకు తీసుకవెళ్లి సంగతంతా చెప్పవలెననుకున్నాను కాని వారప్పుడే క్లబ్బుకు వెళ్లిపోయినారు. మరి నాన్నగారి ఉద్దేశం నాకు తెలిసేఉంది గనుక ధైర్యం తెచ్చుకొని "చూడు మిర్జా ఇన్నాళ్లనుంచీ నీకు నాహృదయం తెలిసేవుండాలి మా నాన్నగారుకూడ ఇందుకు వ్యతిరేకంగాలేరు. అసలు సంగతేమిటంటే, ఈసమ్మర్ వాకేషన్‌లోనే మన మ్యారేజి చెయ్యవలెనని రెండుమూడు రోజుల్లో మీ ఇంటికి రావాలనుకుంటున్నారు. కనుక నీవు నిశ్చింతగా ఇంటికివెళ్లి మీఫాదరును వప్పించు" అన్నాను. మిర్జా నా రెండు చేతులూ తనగుండెల్లో అదుముకొని "కంపా మాఫాదరు వప్పుకుంటాడని నమ్మకం లేదు కాని మనకీ పెండ్లియైతే కాకపోయినా

(౪ వ పేజి చూడుడు)

రాష్ట్రీయ వార్తలు

నల్లగొండ

కలరావ్యాధి వివరములు

(ప్ర. ప్రకటనశాఖ)

హైద్రాబాదు ౨౧ ఆబాన్.

౧౭ షహరేవరు నుండి నల్లగొండయందు ప్రారంభమైన కలరావలన యింతవరకు ౬౧ రు వ్యాధిగ్రస్తులై ౨౦ మంది మరణించిరి. క్రింది పృథక్కరణముకలన జనాభా యందలి వివిధమతముల, వర్గముల వివరములు విశదము కాగలవు.

హిందువులు

ఉన్నత వర్ణములు—నిమ్న జాతుల వారు

పురుషులు స్త్రీలు పురుషులు: స్త్రీలు

౭ (వ్యాధిగ్ర:) ౨ (వ్యా) (౪ వ్యా) (౧౦ వ్యా)

౨ (మరణించిరి.) (౧ మ) (౨మ) (౪ వ్యా)

మహమ్మదీయులు

౧౭ (వ్యా) (౧౭ వ్యా)

౩ (మ) ౯ (మ)

క్రైస్తవులు

౧ (వ్యా)

౧ (మ)

మొత్తము

౬౧ వ్యాధిగ్రస్తులు

౨౦ మరణించినవారు.

దీనియం దధిక సంఖ్యాకులలో మహమ్మదీయులందు స్త్రీలు కలరు. వీరు కల్లుత్రాగుట కలవాటుపడువారు గారు నిమ్నజాతులవారిలో నిద్దరిందరు మాల మాదిగెలు—౪ రు వ్యాధిగ్రస్తులై ౬ రు మరణించిరి.

ఆరోగ్యశాఖవారు సివిల్ సర్జన్ గారి ప్రత్యేక పరిశీలనమువందు ప్రతికేసును చివరవరకు పరిశీలించి చూచిరి. చిహ్నములన్నియు కలరా తప్ప మరొకటి కానట్టుగా విదితమైనది.

(౨౩ ఆగస్టు తేదిన "రాష్ట్రీయవార్తలు" శీర్షకక్రింద ప్రకటింపబడిన నల్లగొండ స్వకీయ విలేఖరి విషయముల కిది ప్రకటనశాఖవారంపిన ప్రత్యుత్తరము. మా స్వకీయ విలేఖరి తెలిపిన యంశములలో "కల్లులో రోమో మత్తు పదార్థము కలుపుచున్నటుల" కిం వదంతులవలననే ప్రజలు వాంతిభేదులచే మరణించు చుండినటుల గలదు కాని యీ మరణములు కేవలము కలరావలననేయని విచారణానంతరము తేల్చబడినది. —సం)

పెండ్లిపిచ్చి

(స్వకీయ విలేఖరి)

ఖమ్మము ఆబాన్ ౨౦.

ఈ తాలూకాలో చేరిన కోమట్లగూడెం గ్రామాధికారియగు నామవరపు రామారావుకు పూర్వము పది సంవత్సరముల భార్య గతించుటచే మరల వివాహము గావించుకొనను ద్దేశించి బ్రిటిషిండియాకు వెడలి వేయిరూపాయాల నొసగి యొక ముప్పది సంవత్సరముల వనితను తీసికొనివచ్చిరి. ఈమెతో అయిదు సంవత్సరముల బాలుడొకడును యుండెను.

వివాహము జరుగనున్న నాడు ఆమె తమ్ము నందిగామ తహసీలుదారుకిచ్చి వివాహము చేసెదమనిఅన్నారు కావునరామారావుగారిని వివాహమాడనని పంకుపట్టెను. కాని పలుగురుప్రముఖుల ఆదేశమున రామారావుగారిని వివాహమాడెను.మూడు నెలలు జరిగినతరువాత యొక నాడు ఆమె పొయగింటికి వెడలిపోయెను. రామారావుగారు వెడలిరమ్మనగా రానని బదులుచెప్పెను. గ్రామప్రముఖులు మందలించగా తన కదివరకే వివాహమైనదనియు, వెంటనున్న బాలుడు కాక మరిద్దరుకుమారులును గలరనియు, తాను భర్తకడకు వెడల నిశ్చయించుకొన్నాననియు తెలిపెను.

శ్రీ రామారావుగారు స్థానిక రక్షకశాఖ అమీనుసాహెబుతో గూడా చెప్పించెను. కాని యెట్టిఫలితమును గలుగలేదు. మీదు మిక్కిలి ఆమెకోరకపై రైలుకిరాయకై రెండు రూపాయీలొసగిరట. ఆమె స్వస్థలమునకు వెడలి పోయినది.

ఆయుర్వేదౌషధాలయ స్థాపన

(ఒక విలేఖరి)

సికిందరాబాదు: ఆబాన్ ౨౨.

ఈ నగరమునందు ఆయుర్వేదౌషధాలయము లేకుండుటచే ఆయుర్వేదాచార్య శ్రీరంగం సంగమేశ్వర శాస్త్రి గారి పుత్రులగు శ్రీ సుబ్బారావు, రామమూర్తి గారలచే, ప్రభుత్వము వారి టెక్నికల్ సూపరింటెండెంటులగు యల్. గంగాధరంగారి యాధిపత్యమున ఆయుర్వేదౌషధాలయ మొకటి స్థాపింపబడినది. వైద్యశాలా సంస్థాపకులగు ఎన్.వి.ఆర్. శర్మ, కె.ఎస్. రామానుజాచార్యులు, ఎం. హనుమంతరావుగారలు రోగుల కుపచారము గావించుటలో పాల్పడుచున్నది. జూన్ నెల తుదివరకు ఉపచారము నొందిన రోగులసంఖ్య౯౩౧౧ అనుదినము ఉపచారార్థమువచ్చు రోగుల సంఖ్య ౨౫ మొదలు ౬౦ వర కున్నది.

ఇప్పపువ్వును తిను పశువులపై సుంకము.

గ్రామ ప్రజల విచారము

(స్వకీయ విలేఖరి)

నల్లంపట్ల: ఆబాన్ ౨౧.

ఈగ్రామము సిరిసిల్లతాలూకాలో చేరినది. ఇచట కొన్ని ఇప్పచెట్లు గలవు. సామాన్యముగా ఇప్పపువ్వును వేసంగికాలమునందు గొర్రెలు మేకలు తినుచుండును ప్రతి సంవత్సరమును కొందరు మహమ్మదీయులు గ్రామమునకువచ్చి మందకొక గొర్రెనో లేక కొన్ని రూపాయీలనో గైకొనుచుండిరి

ఈసంవత్సరము గంభీర్రావుపేట నివాసియగు అలపల్లి అవుసలనారాయణఅను నాతడు మహబూబుఅలీ అను నొకవృద్ధుని, మరియొక తహసీలు జవానును వెంట నుంచుకొని పశువు లను ఒక్కొక్క—దానికి ఒక అణాయు, గొర్రెలకు, మేకలకు ప్రతియొకదానికి ౨పైసలచొప్పన వసూలు చేయుచున్నారు. ఇవ్వమనినచో పటేలు, పటువారీలు వసూలుచేయించి యిచ్చుచున్నారు.

పశుల నష్టమువలనను, పశువ్యాధుల వలనను కష్టములకులోనైన ప్రజలు దీనివలన చాలవగచుచున్నారు.

ఇట్టివార్తలే ఈ తాలూకాలోని చీర్లవంచ, బద్దెనపల్లి, విలాసాగరము, మొదలగు గ్రామములనుండియు వచ్చినవి.

స్త్రీ, శూద్రులకు వేద పఠనాధికారము గలదు

ఖమ్మం సనాతనుల ఆందోళన

తెలకొండపల్లి ఆబాన్ ౨౩.

ఈగ్రామము ఖమ్మంతాలూకాలో చేరినది. ఇచటికి శ్రీ సరస్వతీస్వాములవారు విచ్చేసి, స్త్రీలకు, శూద్రులకు (సర్వమానవులకు) వేదము పఠించుట కధికారమున్నదనియు ఈ ప్రాంతములందు కమ్మవారని పిలువబడువా రందరును క్షత్రియులనియు, వీరు యజ్ఞోపవీతమును ధరించవచ్చుననియు బోధించుటచే మాగ్రామ సనాతన వైదికబృందమున అలజడికలిగినది. అయినను స్వాములవారు తమప్రచారమును, ప్రబోధమును సాగించుచునేయుండిరి. కొన్ని దినములు గడచినపిమ్మట సనాతనబృందము పక్షమున శ్రీ చంద్రశేఖర శాస్త్రిగారు స్వాములవారితో వాదనకు పూనుకొని అపజయమును గాంచిరి స్వాములవారు అందుపై శాస్త్రిగారికి కొన్ని ప్రశ్నలను పంపి వానికి సమత్తరము లొసగకుండె వారోడిపోయినట్లుగా ప్రకటింతుమని రిజిష్టరీ నోటీసు నొసగిరి.

దినిపై శాస్త్రిగారు రాబోవు కార్తీకమాసమందు పర సమావేశపరచి అందు పండితుల వాదనలు జరుపబడునదియు, ఏ పక్షమువారోడిన అపక్షమువారు, విజయము బడసిన పక్షీయుల ప్రచారమునకు, సహాయము గావించవలయుననియు వ్రాసిరి. అందుకు స్వాములవారు గూడ సమ్మతించినారు.

ఓరుగల్లు

మండలాంధ్ర జన సంఘము

శ్రీ మా. రామకోటేశ్వరరావు గారిటుల వ్రాయుచున్నారు:

ఇల్లెందుమంచి నాకందిన లేఖవలన యిల్లెందు తాలూకాపక్షమున శ్రీయుత గొట్టుపర్తి సుబ్బారావు, కొండపల్లి గోపాలరావు దేశముఖు దేశపాండ్యాగార్లు ప్రతినిధులుగా ఎన్నుకొనబడినట్లు తెలుపుటకు సంతసించుచున్నాను ఇల్లెందుతక్కినతాలూకాలలో ఖమ్మం, మహబూబాబాద్, పాలవంచ తాలూకాల ప్రతినిధుల నామముల పేర్కొనబడినచో, ములుగు షాఖాల ప్రతినిధుల ఎన్నికను జరిపించి జిల్లాసంఘము ప్రకటించబడును. గాన పై తాలూకాలవారు త్వరగా సహాయమొనర్చి, కృతజ్ఞతకు పాత్రులయ్యెదరని విశ్వసించుచున్నాను

గోలకొండపత్రిక

ఈశ్వరనామ సం॥ర భాద్రపద బ॥౧౧

గురువారము

శ్రద్ధాంజలి

విశ్వమానవాభ్యుదయమునకు, సర్వమానవసమత్వమునకు, పారతంత్ర్య నిర్మూలనమునకు సాధనమంత్ర ముపదేశించిన నిష్ఫలాపేక్షకర్మయోగులలో మహాత్మా మోహనదాసు కరంచంద్ గాంధీగారపూర్వులు. రేపు స్థిరవారము ౨అక్టోబరు తేదిన ఆర్యావర్తమందంతటనేగాక విశ్వ మానవవ్యాదయప్రపంచమునందంతట మహాత్ముని ౬౯ వ జన్మదినోత్సవము దీక్షాతంత్రములతో జరుపబడనున్నది.

కాలవశమున మహాత్ముడు భారతావనియందు జన్మించినను, మానవ ప్రపంచమంతయు గర్వించవలసిన సుగుణ సంపన్నుడాతడు. నేడీ మహావీరుడు మాతృదాస్యవిమోచనార్థము తన సర్వస్వ మర్పించినను భారతీయులపై ప్రత్యేకాభిమాన మేమియులేదు. సర్వమానవాభ్యుదయ ప్రయత్నమే ఈతని సంకల్పము, స్థిరనిశ్చయము.

భారతవర్ష మనాదినుండి పుణ్యభూమియేగాదు, కర్మక్షేత్రము. విశ్వమానవకల్యాణమునకు తపఃశక్తి ధారబోసిన యనేక ఋషిపుంగవుల కార్యక్షేత్రము, పుట్టిల్లు. అమహానుభావుల నిరూఢాత్మీయభావములకు మనము వారసులము. వారి నిర్ణీతకార్యక్రమమును సాగించుట మన విధ్యుక్తధర్మము. వారు తపతపః ప్రభావముచే నార్జించిన జ్ఞానసంపత్తిని మన కందచేసిరి. కాని అపూర్వవ్యక్తిత్వముగల మహాత్ముడిట్టి జ్ఞానసంపత్తియందు జోక్యము కలిగించుకొనక తాను స్వయముగా నార్జించిన తపోబలమంతయు ముందువెనుక లాలోచించక కష్టభాజనులైన మానవుల అభ్యుదయమునకు ధారబోయుచున్నారు. బుద్ధుడు, క్రీస్తుతప్ప యింతటి త్యాగమూర్తి మరొకరుద్భవించలేదని ప్రపంచచరిత్ర విశదపరచుచున్నది.

ప్రజలయందు జాతీయాభిమానము, కార్యదీక్ష, పుంజీభవింప జేయుటకు వీరారాధన మత్యవసరము. స్వాతంత్ర్యోపాసనమునకిదిపరమ సాధనము. ప్రజలకా వీరావతారుల జీవితరహస్యములు మార్గదర్శకములు. జనసామాన్య మీరహస్యానుకరణముతో అభ్యుదయపథ మవలంబించుచుండునటుల చరిత్రలు విశదపరచుచున్నవి. దీనివలన ప్రజలయందు, పరిస్థితులచే నణగింపబడిన కార్యోత్సాహము ప్రబలును; నూతన శక్తి ప్రజ్వరిల్లును; జాతీయాభిమానము పెంపొంది జాతీయత్వ సంరక్షణమునకు దీక్ష యేర్పడును.

ఒకప్పుడు భారతదేశము ఆర్థిక, రాజకీయ వైజ్ఞానిక, సాంఘిక విషయములందు నాటి నాగరక దేశముల కాదర్శ ప్రాయముగ నుండినను నేడుమాత్ర మన్నిటను నధోగతి ప్రాలైయున్నది. దేశము దాస్యశృంఖలములతో బంధింపబడుటచే సంపూర్ణపారతంత్ర్యముతో హీనత్వమేర్పడినది. వెయి కోట్ల ప్రజలుగల భారతమాతకు వంధ్యత్వకళంకమేర్పడినది.

ఈ హైన్యదశనుండి దేశమును, దేశీయులను మేల్కొలిపి జాతీయచిత్తమువలోకించ శక్తిసామర్థ్యములు కలుగుటకై తపోబలము ధారబోసినవారలలో మహాత్ముడద్వితీయుడు. వీరు ఉపదేశించిన స్వాతంత్ర్యమహామంత్రము, సృష్టించిన అసహాయోద్యమము, వ్యక్తపరచిన సత్యనిరతి, నిర్ణయించిన నిర్మాణ కార్యక్రమము, అభిలషించుచున్న రామరాజ్యము, భారత దేశమునకేగాదు. పారితంత్రము అసహనముతో పొర్లిపోవు ప్రతిదేశమున కమూల్యములు.

సంఘము అభివృద్ధిజెందుపరకు రాజకీయ స్వాతంత్ర్యము సార్థకపడజాలదు. నేడు మనము స్వదేశమందలి స్వదేశప్రభువులతో పాలింపబడుచున్నను ప్రభుత్వమునందు సరియగు ప్రజాప్రాతినిధ్యము లేకుండుటచే ప్రజాభిప్రాయము పాటింపబడకున్నది. ఇట్టిస్థితియందు మహాత్ముడుపదేశించిన, నిర్మాణకార్యక్రమము మన అభ్యుదయమున కత్యవసరము.

రాజకీయ సూత్రము లటుంచుడు. సాంఘికాభివృద్ధికి నిర్ణయించిన ఖద్దరు, అస్పృశ్యతానిర్మూలము, మద్యపాననిషేధములు, మనవంటి సంస్థానముల వారికి రాజకీయముగ నేరములు కాజాలవు. మనది వ్యవసాయక దేశము. వ్యవసాయము ముఖ్యవృత్తి. అతివృష్టిఅనావృష్టిచే దేశమునందు తరుచుగా క్షామములు కలుగుచున్నను దేశమునందు పరిశ్రమ లేర్పడి యుండకుండుట శోచనీయము. మన రాష్ట్రమునపరిశ్రమలు కుంటుబడినవి, వానికి తగు ప్రోత్సాహము మొసగి రాష్ట్రేతర పదార్థములువాడకుండుటకు దీక్షబూనుట ముఖ్యకర్తవ్యము. సగముకడుపుకైన తిండిలభించని దరిద్రస్థితియందున్న మనకు మహాత్ముడు ప్రసాదించిన రాటము మహాప్రసాదము. మనవంటి దరిద్రులకిది కల్పతరువు మనవంటి క్షామబాధితులకు, నిరుద్యోగులకు రాటము కామదేనువు. సంఘమునందేర్పడిన అస్పృశ్యతాచారమువలన దేశమునందేర్పడుచున్న ఘోరములు, బీభత్సవములు వర్ణనాతీతములు. ఈమూఢాచారమువలన సంఘము ఐయికమత్యరహితమగుటయేగాక నలుగురిలో హాస్యాస్పదమగుచున్నది. కాబట్టి దీని నిర్మూలమునకై నిశ్చయించవలయును.

ప్రస్తుతము ప్రబలియున్న మద్యపాన పద్ధతిని తొలగించుటకు ప్రభుత్వము వారే స్వయముగ ప్రయత్నించుచున్నారు. ఇంతేగాక స్థానిక కాంగ్రెసు సంఘమువారు రాష్ట్రమందలి ౨జిల్లాలలో నిషేధప్రచారము పరీక్షార్థము జరుపుటకు సంకల్పించి ప్రభుత్వమువారికి దెలుపుచున్నారు. పూర్వమొకప్పుడీప్రచారము నేరముగా పరిగణింపబడినను ప్రస్తుతము మాత్రము ప్రభుత్వానుమతిబడసి ప్రచారమునకు దేబడుచున్నది. మన రాష్ట్రమును ముఖ్యముగా ఆంధ్ర ప్రాంతము వారి దురలవాటువలన ఎట్టి నీచస్థితి బడయుచున్నది, మేమిదవరకనేకమారులు విశదపరచియుంటిమి. కాబట్టి రేపుజరుగనున్న వీరారాధనపుణ్యసమయమునందు సంఘమును, రాష్ట్రమును అధోగతి పాలొనర్చుచున్న దురాచారముల నిర్మూలనమునకై దీక్షాబద్ధులగుచు మహాత్మునికి దీర్ఘాయురారోగ్యములు ప్రసాదించుటకు పరమపితామహుని ప్రార్థించిన మహాత్మునిపై ప్రజలకుగల గౌరవభావము సార్థ...

క్షామము

భారతదేశము వ్యవసాయకదేశము, పూర్వమొక్కపుడు పారిశ్రామికము గా ప్రఖ్యాతిగాంచినను నేడుమాత్రము సంపూర్ణముగా వ్యవసాయముపై నాధారపడియున్నది. రైతుక్షేమమే దేశక్షేమము.

భారతావని రత్నగర్భితమనియు సుక్షలప్రదాయిని యనెడు విషయము చరిత్రాంశములు. సస్యశాలినియని వినుతికెక్కిన ప్రదేశము నేడు సస్యనాశినిగా మారినది. పారతంత్ర ప్రభావముతో దరిద్రదేవత తాండవ మాడుచున్నది.

వ్యవసాయమే జీవనోపాధిగా నిర్ణయించుకొనిన రైతు అతివృష్టి, అనావృష్టి, సస్యనాశక రోగములు, కీటకబాధలు అడుగడుగునకు సంభవించుచుండుటవలన రైతుయొక్క ఆర్థికస్థితి నానాటికి దుర్భరమగుచున్నది. దీనికి తోడు క్షామదేవత ప్రత్యక్షము.

ప్రభుత్వమువారి కాలమానవినేదికలవలన రాష్ట్రమునందలి ౮ జిల్లాలలో పునాసపైరు లెండిపోవుచున్నటులను, అనేక ప్రదేశములలో వర్షావసరమెక్కువగానున్నటులను, ఆంధ్రప్రాంతమందు వర్షాభావమువలన అబీపైరులు నశించుటయేగా పశువులకు మేతపూర్తిగా కొరతబడినటుల తెలియుచున్నది ఆంధ్రప్రాంతమందలి క్షామ ఘోరములను ప్రకటించుచు ప్రజలు, పశువులు పడుచున్న దుర్భరస్థితిని విశదపరచితిమి. ఇంచు మించుగా ప్రతి తాలూకానుండి ఘోర వార్తలే ప్రతిరోజు వచ్చుచున్నవి. మహబూబునగరమందలి కల్వకుర్తి తాలూకాలోని పెక్కుగ్రామములందమితముగా క్షామమేర్పడి ప్రజలకాహారము లేనందున తాటిపండ్లతిని బ్రతుకుచున్నారు. పశువులకు కావలసినంత మేత, నీరు లభించకుండుటచే మృత్యువువాత బడుచున్నవి. అన్నములేక అల్లాడుచున్న పసిబాలురజూచి రైతు సహించుకొనునుగాని పశునష్టము భరించజాలడు.

ఇంతేగాదు. రాష్ట్రమునందు వృద్ధిగాంచుచున్న ఈక్షామము మహాభయంకర రూపము దాల్చినది. గద్వాలలో, మహబూబునగరమందలి పోలేపల్లిలో జరిగినదృశ్యములు భయానకములు. ఇట్టిప్రదర్శనములే రాష్ట్రమందంతటను ప్రదర్శింపబడు సూచనలు గోచరించుచున్నవి. రైతుకు పైరునష్టముతో పశునష్టము వాటిల్లుచున్నందున ప్రభుత్వమువారు వెంటనే మేత సప్లయిచేయుట ముఖ్యము. అస్థిపంజరములై మూల్గుచున్న పశుగణమును సంరక్షించుట విధ్యుక్తధర్మము. రైతులలో, ప్రజలలో నిరుత్సాహము, విపరీతసాహసము లు పుంజీభవించకుండుటకు ప్రభుత్వమువారు నూతన పద్ధతులు క్షామనివారణకై ప్రారంభించవలయును. క్షామబాధితులకాహారము సప్లైయగుటకు ప్రభుత్వమువారు ధాన్యము గ్రామాంతరము పోకుండుటకు కట్టుదిట్టము లొనర్చుటయేగాక ప్రజలకు తగురీతిగా అందుబాటులో నుండునటుల, చౌకగా లభించునటుల ప్రయత్నించవలయును. క్షామనివారణమునకవసరమగు మార్గములు ప్రభుత్వము వారవలంబించెదరని ఆశించుచున్నాము.

గ్రామోద్ధరణకు టాకీ సాధనము

గాంధిమహాత్మునికి ఒక అమెరికా దేశీయుని సూచన

విలియం బి. బెర్కుడను అమెరికా దేశీయ పత్రికాప్రతినిధి ఇటీవల గాంధిమహాత్ముని దర్శించి వారితో తనకు జరిగినసంభాషణను "న్యూయార్కు టైమ్సు" పత్రికలో ప్రకటించినారు. వారు గాంధిమహాత్మునితో గ్రామోద్ధరణకు టాకీ లు తయారుచేయబడిన టాకీ చాలప్రోత్సాహకరముగ నుండగలదని సూచించిరి. గాంధిమహాత్ముడు అట్టిటాకీకి ఒకకథనుకూడ సూచించెను.

ఆహ్వానము.

కాకతీయసీమ కవికుమారులకు.

"కవిసమ్మేళనము"

అధ్యక్షులు: డా. పిసుపాటి వెంకటరమణయ్యగారు.

తేది; ౫ అక్టోబరు ౧౯32 మంగళవారము.

స్థలము; శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయము, హైదరాబాదు దక్కన్.

శాసనసభ సమావేశము

హైకోర్టుశాసన సవరణ అంగీకరింపబడుట

౧౫ చిత్తుశాసనముల ఉపసంఘ పర మొనర్చబడుట

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు; అబాన్ ౨౮:— నేడు నిజాంరాష్ట్ర శాసనసభయొక్క ౧౩౪౭ ఫసలీ ప్రథమసమావేశము న్యాయశాఖామంత్రులగు నవాబు మిర్జాయార్జంగు బహదురు యాజమాన్యమున సమావేశమైనది. మొత్తము ౨౨ గురు శాసనసభ్యులలో, అధ్యక్ష, కార్యదర్శులుకాక ౧౫ గురు సభ్యులు సమావేశమునందు పాల్గొనిరి.

శాసనసభ ఆలోచనయందుగల మొత్తము ౨౩ చిత్తుశాసనములలో, హైదరాబాదు ఉన్నత న్యాయస్థాన శాసనసవరణ అంగీకరింపబడెను. ఉపసంహరించుకొనవున్న కంపెనీల శాసనసవరణఉపపాదకులగు నవాబు దయాను జంగు బహదురు రాజాలకున్న కారణమున చర్చకు రాజాలకపోయెను. మిగత ౨౨ చిత్తుశాసనములలో దిగువ ౨౧ చిత్తుశాసనములు ఉపసంఘము పరమొనర్చబడెను.

మౌల్వీఅబ్దుల్లాసాహెబు సా॥ చే ప్రవేశపెట్టబడిన దీవాని జాబితా సవరణను గూర్చి విశేష చర్చజరిగి ఒహుజనాభిప్రాయముతో నిరాకరింపబడెను.

సభా సమావేశమున గౌరవనీయులగు అధ్యక్షులు, త్వరలో ఉపకారవేతనముపై ఉద్యోగమును విరమించుకొనుచున్న శాసనసభా కార్యదర్శులగు నవాబు హాషిం యార్జంగు బహదురు రాష్ట్రశాసనసభా అభివృద్ధికై గావించిన కృషిని ప్రశంసించుచు అభినందన తీర్మానము నుపపాదించిరి. గౌరవనీయులగు సభ్యులందరేకగ్రీవముగా తీర్మానము నామోదించిరి.

(వివరములు రాబోవు పత్రికయందు ప్రకటింపబడును.

సంపాదకుడు)

ఫెడరేషన్ వలన టపాశాఖకు నష్టములేదు

టెలిఫోను విస్తరణసమస్య ఆలోచనయందు గలదు

ప్రధానామాత్యుల ప్రకటన

హైదరాబాదు: అబాన్ ౨౮ "టపాశాఖ గావించిన అభివృద్ధికి సంతోషించుచున్నాను. నేను పోస్టుమాస్టరుజనరల్ కాగా నియమింప బడినప్పటినుండియు టపాశాఖపై నాకభిమానముకలదు. టపాశాఖ నాణగజీతకు ఉద్యోగుల న్యాయపూర్వక హక్కులను గూర్చి సానుభూతితో విచారించెదను.

సమాఖ్య అచరణలోనికి వచ్చుటవలన టపాశాఖ కెట్టినష్టమును గలుగదు. రౌండుటేబిల్ కాన్ఫరెన్సు కాలమునాటినుండియు ప్రభుత్వము తమకు సిద్ధించియున్న హక్కులనువదలి కొనజాలమని స్పష్టముగా తెలుపుచుండుటయేగాక, ఈశాఖయందట్టి వైరుధ్యమును కలిగింపనిర్ణయపడలేదు." అని నేడు టపాశాఖోద్యోగులకు ఒహుమతుల నొసగుచు ప్రధాన మంత్రులగు నవాబు సర్ హైదర్ నవాజు జంగు బహదరు ఉపన్యసించిరి.

సర్ అక్బర్ గారు టెలిగ్రాఫిక్, టెలిఫోను శాఖలను విస్తరణ గావించుసమస్యను వివరించుచు నిట్లు తెలిపిరి:—

ఈస ౦బంధముగ సంభాషణలు జరుగుచున్నవి టెలిఫోను విస్తరణసమస్య ఆలోచనయందు గలదు. ఈశాఖ నొకప్రత్యేక కార్యదర్శి అధీనమునుంచవలయునను తలంపుగలదు.

టపాశాఖాధ్యక్షులగు మౌల్వీ మహమ్మదు ఆహమదు సా॥ శాఖోద్యోగులపక్షమున సర్ అక్బర్ గారికి స్వాగతమొసగుచు వారు రాష్ట్రమునకు రాష్ట్రీయులకు గావించిన సేవను పేర్కొనిరి.

మదరాసు శాసన సభలో క్రొత్త ఆచారము

రాత్రివేళ సమావేశము

౨౭ సెప్టంబరునాడు మదరాసు శాసనసభ రాత్రివేళ అర్ధరాత్రివరకుగూడ చర్చల కార్యక్రమమును జరుపుచుండెను. ఇట్లు రాత్రిసమావేశము జరుపుట భారతదేశ శాసనసభలకిదియే మొదటిసారి యగుటచే ఇది చిత్రముగ నున్నది. బడ్జెటులో ప్రభుత్వమువారిచే కోరబడిన ద్రవ్యమును మంజూరుచేయుటకు సభవారు ఓటిచ్చుటకదియే అఖరు రోజగుటచేతను, సభ్యులు ప్రతి మొత్తమునుగూర్చియు చర్చించ కోరుటచేతను, సాయంకాలము కొద్ది విశ్రాంతితో ఓట్లు జరుపక తప్పదయ్యెను.

చేతితో నూలువడకు పరిశ్రమకు సహాయము చేయుటకై ప్రభుత్వము కోరిన మొత్తమువిషయమై జరిగినదీర్ఘ చర్చలోనిఆక్షేపణలకన్నిటికిని ప్రధానమంత్రి రాజగోపాలాచారిగారు సమాధానమిచ్చుచు, ఎప్పుడో ఒకప్పుడు దేశములో ధనమంతయు అందరికి సమానముగ పంచిపెట్టవలసినరోజు రాక మానదనియు ఖద్దరు అట్టిరోజును రాకుండ కొంతకాలము తప్పించగలదనియు, ఖద్దరు గృహపరిశ్రమ అన్నిటిలో ను ముఖ్యగృహపరిశ్రమయనియు, దీనివలన రైతులందరికి సహాయములభించుననియు చెప్పిరి.

రాజగోపాలాచారిగారి సమాధానముచే సంతృప్తిపడి కోరబడినమొత్తములో కోతను ప్రతిపాదించినవారుపసంహరించుకొనిరి. అడిగిన మొత్తము పూర్తిగా ఆమోదించబడెను.

పెండ్లికాకముందే బిడ్డలుగను బాలికలు

లండను పోలీసుల సమస్య

లండనునగరములో ప్రతిరోజు ఇద్దరు ముగ్గురు శిశువులు పారవేయబడుచున్నారు. అట్టిశిశువులు రైలు డబ్బాలలోనో, స్టేషనుల వెయిటింగురూములలోనో, పట్టాలప్రక్కనో కనపడుచుందురు.

ఇంత ఎక్కువగ ఈ నేరములు పెరిగిపోవుచుండుటచే భయపడి; అధికారులు శిశువుల తల్లులకై వెదకుటకు నిశ్చయించినారు. కాని ఏ పదిశిశువులకో ఒకతల్లి దొరకుచున్నది. చాలమంది తల్లులు వివాహముకాని బాలికలు.

పంచాయతి బోర్డులు

(ఎల్. ఆర్. దాచా, సామ్యవాది)

నగరమందలి మేరవ సంఘమునందు కలుగుచున్న స్పర్ధలు, కల్లోలములు అనవసరముగా ప్రభుత్వమువారి న్యాయస్థాన మలంకరింపజేయకుండుటకై సంఘసేవకులు కొందరుప్రయత్నించి 3 మాసముల క్రిందట పంచాయతీబోర్డును నెలకొల్పిరి.

ఈబోర్డువారు ఇదివరకు ౨౦ ఫౌజ్దారి, ౯ దీవానీ వ్యవహారములను, వివాహ విచ్ఛేదనవిషయ మొకటి వ్యయప్రయాసములుగాని, కాలహరణము గాని జరుగకుండ పరిష్కరించిరి. వీనిని గాంచి యితరులు తమవ్యవహారములను బోర్డుద్వారాపరిష్కరింపజేసుకొనుటకుప్రయత్నించుచున్నారు.

జంగ్లీశికోరా అలయమువద్ద(గలబల్గుడా)యేర్పడియున్న యీబోర్డు కార్యాలయమునందవసరముగా నగరరక్షక శాఖవారు జోక్యము కలిగించుకొనుచున్నందున యీ విషయమెంతవరకు న్యాయసమ్మతమని బోర్డువారు విచారించుచున్నారు.

సికింద్రాబాదు బోర్డువారు రిజిమెంటల్ బజారు అభియోగమును, రెండుసార్లు సమావేశమై విచారించిరి, కాని తీర్పుజరుగనందున తిరిగి సమావేశము కానున్నారు.

ప్రతిజాతికి పంచాయితీబోర్డు స్థాపించుకొనుటకు హక్కుకలిగియున్నది.

దీనివలన ప్రజల వ్యయప్రయాసములు తగ్గును. కాబట్టి వివిధసంఘములందలి ప్రజాసేవకులు తమతమ సంఘములందు జరుగుచున్న వాదవివాదములను బోర్డులద్వారా పరిష్కరింపజేసుకొనుట యుక్తమని సవినయముగా దెలుపుచున్నాను. దీనివలన మనవంటి బీదప్రజలకెన్ని యిబ్బందులు, సౌకర్యములు గలవు. ప్రభుత్వము మన ధనమాన ప్రాణ సంరక్షణమునకు నియమించిన పోలీసుదళము ప్రజాసేవకులుగాని పాలితులు మున్ముందుకు కాజాలరని మనము మన అమాయక ప్రజలకు బోధించుట యత్యవసరము.

ప్రజాభిప్రాయములు

హైద్రాబాద శాసనసభా విస్తరణము

శాసనసభ్యులు (పూర్వపు), అడ్వొకేటులగు అబ్దుల్ హసన్ సయ్యదుఅలీ.

"వివిధవర్గముల ప్రజల వివిధమతములు గ్రహించుటకొక కమేటి యేర్పరచినందున నేటి ప్రకటన మొకయదుగు ముందుకేసినదనవచ్చును, కాని పూర్వప్రకటనను కిన్న యేదీగా యుక్తమమైనది కాజాలదు. సభ ప్రతినిధ్య మొక సభ్యనివలన ఆవియు నామకరణముతో జరుగుటవలన శాసనసభయందెటుల ప్రకటింపబడినదో ఆశ్చర్యము గాగలదు, ఇక యితరలోటులేమన, వానియందు నిర్ణీతనిబంధనలేవు కమేటీకృషివలన వెలువడు నివేదిక ప్రజలమందు దాచబడుచున్నది; అదొక రహస్యవిషయముగా ప్రకటింపబడినది. కొంతకాలమునుండి ప్రజలాశించుచున్న దానికన్న అతి తిన్నగా గలదు."

ఆర్యసమాజాధ్యక్షులు, శాసన సభా సభ్యులు (పూర్వపు)అగు శ్రీ వినాయకరావు బ్యారిస్టరు గారు:—

"ఉన్న ఆశయములనుండి పడిపోవుటయేయిది. ప్రకటన నిరాశాజనకము అతి నిరాశాజనకము."

హైద్రాబాద ప్రజాపక్ష రాజకీయ మహాసభ, రాష్ట్రీయ సంస్కరణసంఘ కార్యదర్శులగు యస్.వి.శర్మ బ్యారిస్టరు గారు:

"హైద్రాబాద ప్రజలు కొంతకాలమునుండి నిర్ణీతశాసన సంస్కరణములు కలుగునని ఆశించుచుండిరి; దానికొరకే నిరీక్షించుచుండిరి. అసంబంధనములో నేటిప్రకటన నిరాశా జనకముగాగలదు. ఇన్ని సంవత్సరములనుండి ఆశించుచున్న ప్రజలఅభిలాషలకు చాలా తక్కువగా గలదు. ప్రభుత్వమువారు సంస్కరణల ఆదర్శము బాధ్యతాయుత ప్రభుత్వమని విశ్వసింపజేయుచు ప్రాథమిక జన్మహక్కుల ప్రకటించెదరని ప్రజలు విశ్వసించిరి."

పైజాం కర్ణాటక పరిషదుపాధ్యక్షులగు శ్రీ రామాచారిగారు:

నేను వాహ్యదయమందలి యున్న శాశయసౌధము కుంగిపోవుటవలన వాపుమిగుల నిరుత్సాహకరముగా, విషాదకరముగా గలదు. కొన్ని రోజులనుండి ప్రజలలో రగులుకొనిన అతురత అకస్మికమంతర్థమువలన అణచబడినది. నేటి ప్రకటనయందు చెప్పుకోదగిన విషయ మొకటైననులేదు; దీనియందు ప్రభుత్వమువారి పరిపాలనా పద్ధతిగాని ప్రజలకోరిక అంగీకరించుట ... అపజయముపొందిన పూర్వపు రంగముకేతిరిగి అడింపబడినవి. దేశభక్తియందు మన మూష్ట్రిప త్రులము; దీనికన్న మంచిదానికి మనము అనర్హులమేమో!

ఆంధ్రయువజనసమితి కార్యదర్శులు(పూర్వపు), యువక నాయక శిరోమణులగు శ్రీ మాడపాటి రామచంద్రరావు బి.ఏ, ఎల్.ఎల్.బి. గారు

"ప్రజలయందు అనైక్యపు అగలుకొలిపి బాధలు చేయుట ప్రభుత్వమువారి అవివేక విధానము. భాషాప్రయుక్తముగాకాని నియోజక ఉపసంఘము నరసనిరాశాసూచకము. ముఖ్యవిధానము గొప్పకలహాసహాగా గలదు.

శాసన సభాసభ్యులగు అబ్దుల్లాసాహెబు హైకోర్టువకీలు గారు:

శాసనసభయందు మనకు విశదపరుపబడిన మన ప్రభువుగారి దివ్యసందేశమునకు మనము మిగుల కృతజ్ఞులము, హైద్రాబాదయొక్క శాసనచరిత్రయందిదొక నూతనఘట్ట మేర్పరచినది. ప్రజల రాజకీయ కోరికలభివృద్ధికై ప్రభువుగారికెంత యభిరుచిగలదో వారిఫర్మానే దెలుపుచున్నది. శాసనసభాధ్యక్షులు నేడు శాసనసభయందు వివరించినవిషయములో ప్రభుత్వమువారి కీవిషయము గత ౧౦ సంవత్సరములనుండి ఆలోచనయందున్నదనియు, ప్రజలు దీనికన్న సరళములగు సంస్కరణములు ఆశించిరనియు, వర్తమాన పరిస్థితులలో అవసరములు పూర్తిగాంచుట కొరకింతవరకు విషయములు చేర్చుచున్నాను.

కడపటి వార్తలు

క్షామప్రదేశముల పర్యటన

ఆంధ్ర నాయకులు మానుకొనిరి

(మా ప్రత్యేక విలేఖరి)

మహబూబునగరం, అబాన్ ౨౮

ఇటీవల జరిగిన ఆ.మహాసభ స్థాయిసంఘ సమావేశమునందు తీర్మానింపబడిన ప్రకారము ఆంధ్రనాయకులు క్షామప్రదేశముల పరిశీలనకై గావింపనున్న పర్యటనము కొన్ని అనివార్య కారణములవలన కొంతకాలము వరకు మానుకొనబడెనని రూఢిగా తెలియుచున్నది.

మోతీమహలు దురంతము

స్పెషల్ న్యాయస్థానము వారి తీర్పు

౨౦ అక్టోబరు తేదిన యీ అభియోగము నందు తీర్పుగావించుచు స్పెషల్ మేజస్ట్రేటు గారు నిందితుల విడుదల చేసిరి.

౧౯ ఆగస్టు తేదిన రాత్రి ౯ గంటలకు నిందితుల నిర్లక్ష్యము అజాగ్రత వలన మోతీమహలు థియేటరులో నిప్పంటుకొనుటచే ౧౪ గురు స్త్రీలు కాలిరి. ఆ దీనావస్థ, నిప్పు హోయతితో మరణించుటయు, నిప్పు దేనుమూలముననుండెనో ఇంజర్ గదినుండి ప్రారంభమైనటుల నగరరక్షకశాఖవారు ఛార్జిషీటులో చాలాన్ చేసియుండిరి.

ఉన్నత న్యాయస్థానము వారి ఆజ్ఞానుసారము ఈ అభియోగము ఛార్జిషీటుయందు గాక స్పెషల్ మేజస్ట్రేటు న్యాయస్థానమునందు జరిగినది. నిందితుల పక్షమునుండి అబుల్ హసన్ సయ్యదఅలీ అడ్వకేటు వాదించుచుండిరి. పోలీసు సాక్షుల వాజ్మూలములు, వాదవివాదము లానంతరము మేజస్ట్రేటు తన తీర్పునందిటుల వివరించెను:—

"న్యాయశాస్త్ర సూత్రముల ప్రకారము నిందితులను సాక్షులపై అడ్డుపాట్లు కలుగుటకు వీలు కలిగించనిది నిందితులపై వ్యతిరేక అభిప్రాయము నిర్ణయించబడలేదు. విచారణసమయమునందు నేరారోపితులు స్వయముగా అభియోగము నకుపుటకు స్పష్ట ప్రసాదింపుమని కమీషన్ కన్యులు కోరిరి. కమీషన్ వారు నిందితుల న్యాయవాదిని విచారణగావించుటకు నిరాకరించిన ఆ నిందితుల తరపున చేయబడిన అడ్డుసవాళ్లను ప్రత్యుత్తరమొసగుచు సంగీకరించిరి. సాక్షులపై అడ్డుసవాళ్లు చేయుట కంగీకరించరు.

సాక్ష్యమొసగుటకు పూర్వము లాకప్‌లో నుంచబడిన సాక్షుల వాజ్మూలములు కేవలము నిరర్థకములని శాస్త్రమే నిర్ణయించుచున్నది. అవి విశ్వసనీయములు కావు. పోలీసు లాకప్‌లో పూర్వపు వాజ్మూలములు ముఖ్యము. దీనికి పూర్వపుసాక్షుల వాజ్మూలములు, కర్మాగారీ వాజ్మూలములు యిందులో చేర్చబడును.

పోలీసు ప్రవర్తన జాబితాకు విరుద్ధముగా నుండు. కమీషన్ నుండి పోలీసువారు కూడా యెట్టి అనుమతి పొందియుండలేదు. పోలీసువారి యీ రేజాబితా న్యాయవిరుద్ధము కమీషన్ వారికి అంతయు తెలియకుండెను.

నేరారోపితులపై మోపబడిన నేరము సాక్షుల వాజ్మూలమునుండి నేరము తేలుచున్నదా లేదా విచారింపవలయును. నైజాం క్రిమినల్ ప్రొసీజరుకోడు — వారిచే ఛార్జిషీటు [illegible] అజాగ్రత నిర్లక్ష్యమువలన ప్రాణనష్టమగుట వలన రెండు సంవత్సరముల శిక్ష విధించవలయునని గలదు. నిప్పులు మొదలగు నిప్పు గ్రహించు వస్తువులు సినిమాయందలి ఇంజను గదిలో నుంచబడుటచే నేరము మోపింపబడినది. ఎవరో అజాగ్రతవలన ఇంజన్ గదిలో కాలుచున్న సిగరెట్టు లేక బీడీయో ఇంజన్ గదిలో పడవేయుటచే నిప్పంటుకొను పదార్థమున కగ్ని సంస్పర్శ జరిగినది. వెంటనే నిప్పంటుకొని వ్యాపించెను.

సాక్షుల వాజ్మూలములవలన సినిమావారు అజాగ్రతగా నుండినటుల తేలలేదు. అందువలన బాధ్యత వారిపై నిలువజాలదు. ఇంజన్ గది, నైనుమాగది ప్రత్యేక నిర్మాణముపై నగరపాలక సంఘమువారు అంగీకరించినందున అజాగ్రత, నిర్లక్ష్యములు నేరస్థులపై నారోపింప వీలులేదు."

కాకపోతే, పంచుల విచారణ చర్చించుచు ఈ రాష్ట్రమునందు సినిమాలనుగురించి ప్రత్యేక శాసనము లేదని లేదు. ఇంతేగాక సినిమా వ్యవస్థాపకులకు నిప్పువల్లాపత్తుకు ప్రత్యేకముగా బోధింపబడలేదు. ఏదియు శిక్షణ పొందియుండిన, వారికలవాడిది దీనికి యున్న శిక్షణ గలిగియుండిన ప్రాణనష్టము కలుగకుండెడిది. దీని బాధ్యత నేరస్థులపై నారోపించుట న్యాయరీత్యాగాని, లేక శాస్త్రరీత్యాగాని సమంజసము కాజాలదు. అందువలన మేము నేరారోపితుల నందరిని విడుదలచేయుచున్నాము. వారి నిర్లక్ష్యము, అజాగ్రత అనిర్ణీతములుగా నెంచుచున్నాను. అందువలన తగు సాక్ష్యము లేనందున ఛాలాన్ను రద్దుపరచుచు నేరారోపితులగు రాంచిరావు, మహాసింగు, భగత్ సింగును విడుదలచేయుచున్నాము."

ఆంధ్ర ఆయుర్వేద మహాసభ

అధ్యక్షులయెన్నిక

నిజాం రాష్ట్రాంధ్ర ఆయుర్వేద మహాసభ సమావేశముకొరకు యేర్పడిన తాత్కాలిక ఆహ్వానసంఘ సమావేశము ౧౫ అక్టోబరు తేదిన పండిత్ కేశ్వర శర్మగారి యధ్యక్షతక్రింద సమావేశమై రాబోవు మహాసభకు శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు అధ్యక్షులుగా యేకగ్రీవముతో యెన్నుకొనబడిరి. మహాసభ ప్రతినిధి రుసుము ౧-౮-౦ నిర్ణయింపబడినది. రాష్ట్రమునందు ప్రచారముపలిపి కరపత్రములు ప్రచురించుటకు తీర్మానింపబడినది. ప్రధాన కార్యదర్శిగారు ప్రచారార్థము కరీంనగరం జిల్లాపల్లెల తిరుగుచున్నారు.

హరిజనవర్షోత్సవము

హరిజన కేంద్రసంఘ కార్యదర్శులగు శ్రీ హరిశ్చంద్ర హెడా బి.ఏ., ఎల్.ఎల్.బి గారిటుల తెలుపుచున్నారు.

అఖిలభారత హరిజన సేవకసంఘమువారి నిర్ణయప్రకారము ౨౪ సెప్టెంబరునుండి ౨ అక్టోబరు తేదివరకు భారతదేశమంతటను హరిజనోత్సవములు జరుపబడును. ఈయుత్సవ కార్యక్రమమిటుల నిర్ణయింపబడినది.

౧. హరిజన సేవకులు హరిజన ప్రదేశముల కేగి వారికి పారిశుద్ధతబోధించి స్వహస్తగత సేవ సలుపుట.

౨. హరిజన, హరిజనేతర బాలబాలికలను వ్యాయామ వినోదములకై బహిరంగ ప్రదేశమునందు సమావేశపరచుట.

3. ఊరేగింపు, భజనలు, కీర్తనలతోబాటు అస్పృశ్యతా నిర్మూలమునకు బహిరంగసభల ద్వారా ప్రమాణములు జ్ఞాపకము చేయించుట.

౪. ఉద్యమమునకు ప్రజలలో సానుభూతి కలిగించుట.

౫. కార్యక్రమ సాఫల్యతకు నిధి వసూలు చేయుట. కాబట్టి ప్రతిజిల్లాసంఘమువారి కార్యక్రమమును జయప్రదముగా జరిగించుటకు ప్రయత్నింప వలయును.

మున్నూరుకాపుస్త్రీలసభ

గణాధిపోత్సవముల సందర్భములో గోల్కొండ కిల్లా మున్నూరుకాపు స్త్రీల సమావేశము ఆంధ్రమహిళా సభాధ్యక్షురాలు గారగు శ్రీ అనంతలక్ష్మిదేవిగారు దయచేయనందున స్థాయిసంఘ కార్యదర్శినియగు శ్రీమతి కంటె వెంకటరమణమ్మగారి అధ్యక్షతక్రింద జరిగింది.

ఈసంఘాధీనమందలి పాఠశాల బాలికల ప్రార్థనానంతరం ప్రధానోపాధ్యాయురాలగు శ్రీమతి మంగతాయారమ్మగారు వార్షికనివేదనము తో గానము చేశారు. తరువాత ఆదే పాఠశాలలో ఉపాధ్యాయురాలైన మహేశ్వరి, జ్ఞానమ్మ, కోర్కమ్మ, తాయారమ్మ అనువారు మద్యనిరోధము, స్త్రీవిద్య, పరిశుభ్రత, పాతివ్రత్యము అనుగూర్చి ఉపన్యసించిరి. కొందరు బాలికలు కోలాటము ప్రదర్శించిరి. తరువాత శ్రీమతి సీతాకుమారిగారు మూఢవిశ్వాసములను గురించి ఉపన్యసించిరి. అధ్యక్షురాలి అంత్యోపన్యాసానంతరము అల్పాహారము విందు జరిగినది.

"జందెము" వేదమునందు గలదా?

"రాజహంస" గారు యిటుల వ్రాయుచున్నారు

ప్రస్తుతము హిందూ ద్విజాలలో ఉపనయన సంస్కారము చాల ప్రముఖముగా నున్నది. యజ్ఞోపవీతము ద్విజాలకు ముఖ్యముగా ఒరగించు పుచున్నాము. అసలు వేదసంహితలలో నెచట నేని యజ్ఞోపవీతముయొక్క ఆకారముఅనగా ప్రత్తియా? జనుమా? త్రాడకంత? పోగులెన్ని? ఏవయసులో ఎవరు ఏవిధముగా ధరించవలెను? అనుప్రశ్నలకు సమాధానముకలదా? పండితులు, ఆర్యసమాజికులును, శాంతముతో నిష్కపటముగా ప్రకరణోప క్రమాపసంహారములనాధింపుచు వేదమంత్ర ప్రమాణపురస్సరముగ నీపత్రికలో వ్యాసముల ప్రకటించియుఖండభారతీయుల ప్రశంసల నందగోరుచున్నాను. ఈసమస్యచాల ముఖ్యమైనదని విజ్ఞులు తలపకపోరు.

ప్రభుత్వోద్యోగులకు ఖద్దరు యూనిఫారములు

సంయుక్త రాష్ట్ర శాసన సభ తీర్మానము

సంయుక్త రాష్ట్ర శాసనసభ యను అసెంబ్లీ ౨౮ సెప్టెంబరువాడు ఖద్దరునుగురించి ఆమోదించిన ఒకతీర్మానము ప్రభుత్వమువారు ఇకమీదట తమ ఉద్యోగులకిచ్చు యూనిఫారములన్నియు ఖద్దరువిగ నుండవలెననియు, చేతితో నేయబడినవై యుండవలెననియు, ప్రభుత్వమువారు కొను వస్తువులన్నియు, భారతదేశములో దొరకనివితప్ప, స్వదేశీవిగ నుండవలెననియు కోరుచున్నది. సభవారు కొన్నిభూములను పశువుల మేతకై ప్రత్యేకించవలెనను క్రొత్త తీర్మానముపై చర్చించ, అది ఉపసంహరించుకొనబడెను. తిర్వా రాజాగారు జమీందారులు కట్టవలసిన పన్నులకై వారలయెడ కఠినచర్య అవలంబించరాదను తీర్మానమును ప్రతిపాదించిరి.

పురపాలక సంఘపు బడ్జెటు

౧౯౪౭ ఫసలీకి నగర పురపాలక సంఘమునకు ౪౮౮౮౪౭౫ ఉ౫౦ రూప్యముల లోపల బడినవి. పు.పా.సం. యితర ఆదాయముల చేర్చిన మొత్తము ౨౦౮౬౪ల రూపాయలు ౦౪౪ రూప్యములు అంగీకరింపబడినవి. స్థాయి సంఘమువారు ౧౪ లక్షల ౬౯ వేల ౯ రూప్యముల వ్యయము నిర్ణయించిరి.

౧౩౪౮ ఫ.లో మొత్తము ౨౬ లక్షల ౧౦౧౧ రూప్యముల అంచనా వేయబడెను. వ్యయము ౧౬ లక్షల ౨౬వేల ౧౯ రూప్యముల వ్యయము అంచనా వేయబడెను.

శిశువులకు ఉచిత వైద్య వి[illegible]

హైదరాబాదు నగరం [illegible] ఆయుర్వేద సదర్ దవాఖా[illegible] పెద్దలకూ అన్నివిధమ[illegible] తగుచికిత్సలూ జరుపబడు[illegible]

చిన్నపిల్లలకు పళ్ళవచ్చే[illegible] వాలుగు ఎళ్లవరకూ ఎ[illegible] పించుతూ ఉంటాయి. [illegible] కొంకర ముదరపెట్టి చూపు[illegible] వంటిని, సోమిడితని, ఈ[illegible] పేర్లుపెట్టి ఏమేమో యం[illegible] మోహితులై పిల్లలను [illegible] కుల చూచుచున్నాము. వేటికైనాసరే, పర్లువ[illegible] గర్భవాతము ఎందుక[illegible] దము, ఈమొదలైన వ[illegible] డ ఆమోఘమైన చికి[illegible] స్వానుభవముపై [illegible] ఉచితంగా యిట్టి[illegible] రములలో ఒకవి[illegible] ఈవిధమైన చికి[illegible] వల్ల ఆంధ్రదే[illegible] క్కడ చికిత్స[illegible] హైదరాబా[illegible] వారు తమపిల్ల[illegible] టకే యిచ్చుట[illegible] ట యుత్తము[illegible] గారు వ్రాయ[illegible]

శ్రీకృష్ణ దే[illegible]

[illegible]

అక్టోబరు ౧[illegible] సోమేశ్వరర[illegible] జరుగును, శ్రీ[illegible] ను. ప్రతాప[illegible] యుపన్యసిం[illegible] న, సభ్యుల[illegible] న్నికలలో ప[illegible] జరుగునట్లు[illegible] ౧౯౩౮ తది[illegible] కేశముగుని[illegible] నిలయ కా[illegible]

"[illegible]

౧. శ్రీశ్రీ రా[illegible] రావు [illegible] సంస్థాన[illegible]

౨. శ్రీశ్రీ రా[illegible] వారు వ[illegible]

3. మ.రా.శ్రీ[illegible] చరణు గా[illegible]

౪. శ్రీమతి య[illegible]

౫. మ.రా.శ్రీ [illegible]

౬. ,, యశ్వ[illegible]

౭. ,, ఖుందవ[illegible]

౮. ,, శాస్త్రు[illegible]

౯. ,, మురవరం [illegible]

౧౦. ,, కల్వకుంట్ల ఈ[illegible] గు[illegible]

౧౧. ,, త్రివిక్రమ తిప్పయ్య[illegible]

౧౨. ,, తూర్పు ఆంధ్రుడు

హైద్రాబాదు ఆయు[ర్]వైద్య సంఘము

౨౪-౯-౧౯౩౮ శుక్రవారము మధ్యాహ్నం ౨-౩౦ గంటలకు "కవిరాజ ఫార్మసీ" యందు వైద్యసంఘముయొక్క ౩౪ వ సమావేశము జరిగెను. సంఘాధ్యక్షులగు శ్రీ కవిరాజ శివకల్పకగారు అధ్యక్షత వహించిరి. "సంఘముయొక్క ద్వితీయ వార్షికోత్సవమును ౩౦ వ నవంబరునాడు జరుపుటకును అనాడే ధన్వంతరి జయంతిని జరుపుటకును తీర్మానించబడినది."

తరువాత ప్రథమమున శ్రీయుత వి. నారాయణస్వామి "వైద్యరాజ"గారు [illegible] టైఫాయిడ్ అను వ్యాధినిగురించి తాము ఉర్దూలో వ్రాసుకొనివచ్చిన వ్యాసమును చదివిరి.

అనంతరము సంఘ కార్యదర్శిగారగు శ్రీ మాన్ తిరువెంకటాచార్య "వైద్యరాజ"గారు పై వ్యాధినిగురించి చాలవివరముగను సుప్రమాణముగను అంగ్ల ఆయుర్వేద సిద్ధాంతముల ప్రకారము చర్చించిరి.

అధ్యక్షుల యనుమతిని సంఘోపాధ్యక్షులగు శ్రీమాన్ డా. బి. ఎ. ఆచార్యగారు రాబోవు ఆంధ్రమహాసభతోబాటు జరుగనున్న నిజాం రాష్ట్రాంధ్రాయుర్వేద మహాసభను గురించి సభ్యుల కెరుకపరచి పై మహాసభను జరుపుటకై హై, ఆ. వై. సంఘసభ్యులెల్లరు తమ శక్తికొలది తోడ్పడి మహాసభను జయప్రదముగా జరుపుటకు తోడ్పడవలెనని కోరి సభ్యులందరు నా ఆహ్వానసంఘమునందు చేరవలెననియు ప్రార్థించిరి. అనంతరము కార్యదర్శిగారి కృతజ్ఞతతో సభముగిసెను.

భా[illegible]
చాల[illegible]
పడుచున్న[illegible]
అయినను
ములను ఏదో[illegible]
వలెను. కాబట్టి
నల్లిదరె నలిపివేయుట
గౌరవము వారియెడ [illegible]
ఎక్కువ క్షేమకరము.

ఈవిషయములలో భారతీయ ప్రాచీనమతమునకు చెంది, సంస్థానాధిపతుల మిత్రుడైన గాంధి మహాత్ముని అభిప్రాయం. ఆధునికులలో ఆధునికుడును, విపరీత విద్యావంతుడునునగు జవహార్లాలు నెహ్రూ కోమటికంటె ఎక్కువ అనుకూలము, జవహార్లాలు సంస్థానాధిపతులను గానున్నను, సంస్థానాధిపతులను అభిప్రాయమునైనను వీలాటిను అయుధములో పెట్టి చంపెడివారే!

మొత్తముమీద కేంద్ర ప్రభుత్వము అదర్శప్రాయముగ నిర్మింపబడనున్నను, కాంగ్రెసు మరొక రాజ్యాంగముస్థిరపరచబడువరకు అగ్రహముతోనే దానినంగీకరించి, ఈలోగా దానిని భారతజాతీయతకు తగునట్లు మార్పుకొనుటకు యత్నించగలదని తోచుచున్నది.

రాష్ట్రములో
సికిందరా[illegible]
వరంగల్ ఔరంగాబాదు,జాల్నా
కొవస్లీ జంక్షన్ [illegible]
సింగరేణి కొలరీలు—వి. నాగభు[illegible]
యడ్విన్ జోన్సు, యమ్. యమ్. ఎ., [illegible]

పరిణామము

(౪ వ పేజీ తరువాయి)

వందేమాతరం ప్రార్ధనకు మహమ్మదీయ సభ్యుని ఆక్షేపణ

మదరాసు శాసన సభాధ్యక్షునికి ఆగ్రహము కలుగనంతవరకు విషయము పోవుట

౨౩ సెప్టంబరు నాడు మదరాసు శాసనసభా ఉదయ సమావేశములో కొంత అందోళన జరిగెను ప్రార్థనకుముందు ఆ శాసనసభ యందలి ఇరువురుమహమ్మదీయులలో నొకరగు లాల్జాన్ గారు లేచి, సభలో ప్రార్థనకై పాడబడుచున్న "వందేమాతరం" గీతము ఇస్లాముపై యుద్ధ ఘోషగ నున్నదనియు, అందువలనది ఇస్లాం మతమునకు పరాభవకరమనియు ఆక్షేపణ సూచించి, ఈవిషయమై అధ్యక్షుడు పరిష్కారము చేయవలెననిరి అధ్యక్షుడు ప్రార్థనానంతరము పరిష్కారమును తెల్పగలననెను అందుపై లాల్జాన్ గారు కోపములో సభనుండి లేచి పోయి ప్రార్థనానంతరము తిరిగివచ్చిరి అప్పుడు అధ్యక్షులవారు లాల్జాన్ గారు సూచించిన ఆక్షేపణ విషయమై తమ నిర్ణయ మసగవా యని అడిగిరి

అంత నిర్మాణశాఖమంత్రి యాకూబ్ హసన్ గారు ఆక్షేపణచేసిన సభ్యుడు తన తెగకుసంబంధించిన ఇతరసభ్యులతో నాలోచించి ఈ ఆక్షేపణచేసినబాగుండెడిదనిరి ఇప్పుడైనను లాల్జాన్ గారు తమ తెగవారగు ఇతరసభ్యులతో గలిసి అధ్యక్షులవారితో అంతరంగికము గా ఈవిషయము మాట్లాడుకొనుట మంచిదని సూచించి, ఇప్పుడు ఆక్షేపణను ఉపసంహరించుకొన దగునని రి సభలో ముస్లింలీగు నాయకులగు మహమ్మదు ఖాన్ గారు లేచి "వందేమాతరం" గీతముమ ప్రార్థనగా పాడుచున్నవిషయము కొంతకాలముమనుండియు ముసల్మాను సభ్యుల మనస్సుల నాందోళన పరచుచున్నదనిరి కాని సభలో ఆక్షేపణ దెలుపుట తమ సమ్మతము కాదనుచు ఆక్షేపణ నుపసంహరించుకొనుటకు లాల్జాన్ గారికి సూచించిరి.

అంత అధ్యక్షులవారు లాల్జాన్ గారు ఆక్షేపణను ఉపసంహరించుకొనుటకు ముందు సభవారికి క్షమాపణ తెలుపుకొనవలెననియు, లేక ఆక్షేపణ నటులేయుంచి, అధ్యక్ష నిర్ణయము కోరినచో ఒసగబడుననియు చెప్పిరి. రాజగోపాలాచారి (ప్రధానమంత్రి) గారు లేచి లాల్జాను గారు ప్రార్థన ముగియుపరకు బైట నేయుండి తరువాత వచ్చి తమఆక్షేపణను తెలుపుకొనియుండవచ్చుననియు, వారట్లు చేయకమండే వచ్చి ఆక్షేపణ తెలిపి అధ్యక్షుని నిర్ణయము కోరి, అధ్యక్షుడు నిర్ణయమొసగు లోపల ఆగ్రహముతో వెడలిపోవుట సభవారియెడలను అధ్యక్షునియెడలను అగౌరవకరమనియు, కాని క్షమాపణకోరుటకై లాల్జాన్ గారిని నిర్బంధ పరచవలసినంత అవసరములేదనియు, కాని ఈవిషయమున అధ్యక్షులవారి ఇష్టమనియు సూచించిరి

అంత లాల్జాన్ గారు "గౌరవము"గా తాము లేవనెత్తిన యాక్షేపణ నుపసంహరించుకొనిరి

అప్పు డధ్యక్షులవారు ఒక దీర్ఘప్రకటనచేసిరి ఈ ప్రార్థనయను దొకటి సభా ప్రారంభమునకు ముందు బ్రిటిషు పార్లమెంటు కామన్సు సభకును, కనడాలో కామన్సుసభకును ఉన్నట్లే తమకును ఉండుట మంచి ఆచారమని తలచి, నానామతస్థులు కూడియున్న సభలో ఎటువంటి ప్రార్థన తగిన విషయము చాల దూరము ఆలోచించవలసిన విషయము గనుక ఈలోగా అస్వతంత్రమైన జాతికి మాతృభూమి స్తవము తగినదని నిర్ణయించుకొంటి మనియు, భారతదేశ మంతటను హిందువులు, ముసల్మానులు, క్రైస్తవులుకూడ ఈ గీతమును పాడుచున్నారనియు, ఈ గీతమునకుతోడుగా ఒకరోజు వేదములనుండియు, ఒకరోజు ఖురానునుండియు, ఇంకొకరోజు బైబిలు నుండియు ప్రార్థనల నేర్పాటుచేయవలెనని తా నాలోచించుచుంటిననియు, ఈవిషయము సభవారి ఆలోచనకు సమర్పించబడగలదనియు, ఒకసభ్యుని వలనచే ప్రార్థనతర్వాత ప్రశాంత గంభీరముగ నుండవలసిన సమయములో, ఇంత కలత మూలముగ ఒకపాడు గాటి స్టేటుమెంటును చేయవలసివచ్చుట విచారకరముగ నున్నదనియు చెప్పిరి

సర్ విలియంరైట్ గారు హిందీలో పాడబడుచున్న ఆగీతముయొక్క అర్థము తెలియనివారలకు ఇంగ్లీషుభాషలో దాని తర్జుమాను తయారుచేయించి అందజేయగలరాయని అడుగగా, అధ్యక్షులవా రందు కంగీకరించిరి.

మకరధ్వజరసం

నపుంసకతైలం

డాక్టర్ రత్నంబదర్స్ మెడికెల్ హాల్ 252, ౮ మలకపేట, హైదరాబాదు

లకోటా ప్రశ్నలు

కలరా కలరా

విక్టర్ డ్రాప్స్

జీ. రఘునాథ్‌మల్, బ్యాంకర్

బ్రాంచీలు.—హెడ్ఆఫీసు చాదర్‌ఘాటు టెలిఫోన్ నెం. ౨౭

పత్తర్‌ఘట్టి

సికింద్రాబాదు

ఏజంట్లు. మెసర్స్—థామస్‌కుక్ అండ్ సన్సు ఇన్కార్పొరేటెడ్

ప్రసిద్ధిజెందిన సిగరెట్లు

1 గోలకొండ 2. దక్కన్‌ఫ్లాగ్ 3. చార్‌ఖందీల్

హైదరాబాదు దక్కన్ సిగరేటుఫ్యాక్టరీ (హైదరాబాదు దక్కన్)

త్వరపడుడు! చౌక చౌక చౌక- త్వరపడుడు!

హోలీ- బి-జి మార్గపు పుస్తకము

కొద్ది ప్రతులు మాత్రమే గలవు

వేంకట్రామ అండు కో.,

పుస్తకముల వ్యాపారము. సికింద్రాబాదు.

డోంగ్రే గారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియును, బలమును, ఆరోగ్యము నిచ్చును.

H S L C & ఉస్మానియా మెట్రిక్

125000

వ్యక్తులు

మీరుకూడ దానినే నిర్ణయించుకొనుడు

హైదరాబాదు-దక్కన్.

స్వతంత్రము— పొందుటకు

INDEPENDENCE

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

దివిజయము స్థిరము

ది స్టార్ ఆఫ్ ఇండియా ఏ. జి.

అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి: హనుమకొండ

The only Leading National Bi-weekly of the whole Andhra Desa

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 12 | HYDERABAD-DECCAN Thursday 30 September 1937 | Number 41

నిజాం రాష్ట్రములో క్షామము

పోలేపల్లి ప్రజలపై దొమ్మి నేరము

క్షామబాధితులకు నాగులపైధాన్య మొసగనందున సాహుకారి యింట ధాన్యముతీసికొనుట

మహబూబునగరంజిల్లా అదాలతునందు ౨౧ రిపై అభియోగము

(స్వకీయ విలేఖరి)

మహబూబునగరము అక్టో ౨౦

జిల్లా అదాలతునాజంనకు మౌల్వీ సియా దకలీఖాన్ సా॥ సమక్షమునందు పోలేపల్లి దొమ్మి (డాకా) అభియోగము విచారణకు వచ్చెను. గ్రామమునందంతటను అందోళన కలిగియుండెను. ఎదటమాదిగను, గొంగళ్లు చేతి కర్రలు ధరించిన రైతులు గుంపులు గుంపులుగా కొనవచ్చుచుండిరి. వారి వాదికముఖములపై క్షుత్కళలు తాండవ మాడుచుండెను. ఉదయము తొమ్మిదిగంటలగుటతోడనే యీ జనమంతయు జిల్లా అదాలతు కార్యాలయముకడకు వచ్చెను. ఆవరణయంతయు వీరితో నిండిపోయెను. జిల్లా అదాలతు నాజంసా॥ మోటారు జనాధిక్యతవలన రోడ్డుపై కొంత పేపాగవలసి వచ్చెను.

ఈ అభియోగమునందు నిందితులుగానున్న ౨౧ గురు పోలీసు కాపలాతో న్యాయస్థానమునకు కొనిరాబడిరి. అభియోగము విచారణ ప్రారంభమైనపిదప నాజంసా॥ ముకద్దమా చాలాను అగువరకు నిందితులు పెండరూపాయల జమానతుపై విడుదలగావించుట కాజ్ఞనొసగిరి.

అభియోగవిశేషము క్రిందివిధముగా తెలుపబడుచున్నవి:

జడచర్లకు అరుమైళ్ల దూరమునందుగల పోలేపల్లియను గ్రామమునందును, ఇతర ప్రాంతములందువలెనే క్షామము ప్రబలి యుండుటచే గ్రామవాసులకు ఆహారధాన్యము లేకుండుటచే వారు తమ సాహుకారుకడకేగి ధాన్యమును అప్పుగానిమ్మనియు, కాలమైనతర్వాత నాగుల తోసహా ధాన్యమును ముట్టచెప్పెదమనియు ప్రార్థించిరి. కాని ఆసాహుకారి ధాన్యము లేదనెను. అక్టో ౧౪ వ తేదీనాడు సాహుకారి గ్రామాంతరవాసియగు ఖండేరావు అనువానికి కొంత ధాన్యమును విక్రయించెను. ఈవార్త గ్రామవాసులకు తెలిసి సుమారు ౨౫౦ మంది ఖండేరావుకడకేగి గ్రామవాసులు ఉపవాసముండ ధాన్యమును పొరుగూరికి తీసికొనిపోగూడదని తెలిపి, ఆధాన్యమును పంచుకొని యొకరంత ధాన్యమును తీసికొనినది చాటిశా వ్రాసియిచ్చిరి. సాహుకారి ఈవిషయమును పోలీసువారికి నివేదించుకొనగా వారు గ్రామవాసులలో ముఖ్యులగు ౨౧ గురిపై దొమ్మినేరమారోపించి న్యాయస్థానమునందు చాలాను చేసియున్నారు.

నిందితుల పక్షమున శ్రీ నందగిరి వెంకటరావు బి. ఎ., ఎల్ ఎల్. బి. హైకోర్టువకీలు, శ్రీ నారాయణరావు హైకోర్టువకీలు గారలు వాదించుచున్నారు.

క్షామ బాధితులకు అధికారులసానుభూతి.

శిస్తు సంపూర్ణముగా మాఫిచేయబడునని ప్రజల విశ్వాసము.

(ఒకవిలేఖరి)

బీబీనగరము అక్టో ౨౩

ఈసంవత్సరము వర్షాకాలము ప్రారంభమైనప్పటినుండియు సరియగువర్షములు కురియకుండుటచే పశువులకు నీరుదొరకుట దుర్లభమైనది. వరిపైరు లెండిపోయినవి. ఈ వారమునందు కురిసిన వర్షమువలన నీటికరవు కొంతవరకు పమనీనది.

ఈవారమున అత్రాపుబల్దాజిల్లా తాలూక్దారు, తహసీల్దారుగారలు పరిశీలనార్థము గ్రామమునకేతెంచిరి. గ్రామప్రజలు పైరులనష్టమును, తమకష్టములను నివేదించుకొనగా అధికారులు తమ సానుభూతిని వెల్లడించి, పైరుల నష్టమునుగూర్చి పంచనామా చేయుటకై గిర్దావరున కాజ్ఞనొసగిరి. ఈసంవత్సరము శిస్తువంతయు సంపూర్ణముగా మాఫీగావింపబడునని ప్రజలాశించుచున్నారు.

పఠనాలయము

గతమాసమునందు జిల్లా ఆంధ్రప్రచారకులు గావించిన ప్రబోధఫలితముగా స్థానిక పఠనాలయమునందొక హిందీపండితుడు నియమింపబడినాడు. పఠనాలయసభ్యులు హిందీ నభ్యసించుచున్నారు.

మోటారుప్రమాదము

ఘటకేశ్వరం, మాగ్రామముమధ్య బాటసార్లకి మోటరుక్రింద నొకయెనిమిదియేండ్లబాలుడు పడుటచే మరణించెను. శవమును భువనగిరి ఆస్పత్రికి రక్షకశాఖవారు పంపిరి. మోటారు అతివేగముగా నడుపబడుచుండెనని తెలియగలదు.

ప్రభుత్వమువారి క్షామవిచారణ సంకల్పము

పర్గీతాలూకా ప్రజల క్షామప్రకటనము

(స్వకీయవిలేఖరి)

పర్గీతాలూకాలోచేరిన పామెన అను గ్రామము రైతులు ౫౦ మంది మొన్నటిదినము తమ యెండిన పైరులను కట్టలుకట్టుకొని నెత్తినమోసికొని హైద్రాబాదునకువెళ్లి టాస్కురుదొరగారికి దరఖాస్తు ఇచ్చుకొనిరి. దానిపై తాలూకాపరిస్థితులను విచారించుటకు ఖయూమాగారికి అజ్ఞ అయినది. వారు ౨౫ అక్టోబరునాడు పర్గీ వెళ్లుచున్నారు. పామెన గ్రామములోను చుట్టుపట్టు గ్రామములలోను చాలబావులు ఎండిపోయినవనియు బావులఅడుగులో నీటికి మారుగా ఎండినబురదపై పుంచిగడ్డి పెరిగినదనియు పశువులెన్నియో చచ్చిపోయినవనియు గ్రామవాసులు దరఖాస్తు లిచ్చుకొని వారనివినుచున్నాము. మాతాలూకాలో ఇతరగ్రామాల రైతులను ఖయూమాగారువచ్చినప్పుడు దరఖాస్తు లిచ్చుకొన దలచుచున్నారు. నిన్న మొన్న కొద్దవర్షాలు పడినను వాటివలనకూడ లాభము లేకపోయెను. పునాసకుప్పి యెండిపోయినతర్వాత వచ్చిన నేమి రాకున్ననేమి. ఇక తరికాని బావులలోనీ రేలేదు. తుఫానొచ్చిన నీరు తినదు రాదు.

క్షామగాధలు

[భారతదేశమునందు వెలసిన నిజాంరాష్ట్రమునందుగూడా తరచుగా క్షామ బాధలు కలుగుచునే యుండును. ఈ బాధ లెప్పుడు అపరిమితములై రాష్ట్రమును, రాష్ట్రీయులను అపారకష్టములపాలు చేయును. మరొకప్పుడు రాష్ట్రమునందలి కొన్ని ప్రాంతములందు మాత్రమవి వ్యాప్తినొందును. ఈ రాష్ట్రమునందు పదునేడవ శతాబ్దమునందు మూడు పర్యాయములును, పదునెనిమిదవశతాబ్దమునందు మూడు పర్యాయములును, పందొమ్మిదవశతాబ్దమునందు పదకొండు పర్యాయములును క్షామము వ్యాప్తినొంది విశేష జన నష్టమును, పశు నష్టమును గావించెను.

అయినను ౧౮౭౬ సంవత్సరము వరకును రాష్ట్ర ప్రభుత్వపక్షమున క్షామ నివారణకై యెట్టి సహాయమును జనసామాన్యమునకు గావింపబడలేదు. అటుతరువాత వ్యాప్తి గాంచిన క్షామములందు ప్రభుత్వమువారు క్షామ నివారణకై సహాయ్య కార్యక్రమమును ప్రారంభించియు, శిస్తులందు తగ్గించియు ప్రజా సామాన్యమునకు సహాయమును గావించిరి. ౧౮౭౬సం॥ర క్షామమునందు ౬౨ లక్షల ౫౦ వేల ప్రజలకు పనులను కల్పించి, ౨౦ లక్షల ప్రజలకు బీదగృహములందు సహాయము గావించిరి. ఈ క్షామనివారణకై భూమిశిస్తునందు తగ్గింపబడిన మొత్తముకాక, ౧౩ లక్షల ౨౫ వేల రూపాయలు వ్యయమయ్యెను. ఇట్లే ౧౮౯౭ సం॥రమునందు ౭౨ లక్షల ౭౫ వేల రూపాయలును, ౧౯౦౦ సం॥రమునందు రెండుకోట్లకు మించిన మొత్తమును క్షామ నివారణకై వ్యయపరుపబడెను.

ఈ సందర్భమున శ్రీ మందుముల నరసింగరావు గారి (రయ్యతు పత్రికా సంపాదకులు) చే విరచితమైన "తుంగభద్రా ప్రాజెక్టు" అను లఘుపుస్తకము నుండి రాయచూరు క్షామ గాధలు వివరింపబడుచున్నవి. ముందు రాష్ట్రమునందు వ్యాప్తి నొందిన ఇతర ప్రదేశముల క్షామ గాధలును, వాని నివారణకై అవలంబింపబడిన విధానములును వివరింపబడును.

సంపాదకుడు]

రాయచూరుజిల్లా నిజాం రాష్ట్రమునకు చివర నైఋతిదిశలో తుంగభద్రా, కృష్ణా నదులమధ్యనుదేశమునందు గలదు. ఈ కారణముననే దీనికి "దుఆబ్ రాయచూరు"అని ప్రఖ్యాతిగలదు. ఈజిల్లాకు పశ్చిమమున బొంబాయి రాష్ట్రమునకుచెందిన బీజాపూరు, ధార్వారు జిల్లాలును, దక్షిణమున మదరాసు రాష్ట్రమునకుచెందిన కర్నూలు, బళ్ళారిజిల్లాలును గలవు. రాయచూరు జిల్లాలో గద్వాల, అనగొంది మొదలగు తెలుగు సంస్థానములే గాక దిగువ యెనిమిది తాలూకాలుగలవు. (౧) రాయచూరు, (౨) అలంపూరు, (౩) మాన్వి, (౪) దేవదుర్గము, (౫) లింగ్సుగూరు, (౬) సింధనూరు, (౭) గంగావతి, (౮) కుష్టగి.

ఈజిల్లావాసులు కర్ణాటక భాషను మాట్లాడెదరు. ఇచటి భూములు తెలంగాణా భూములవలె యుండును. ఈజిల్లా విస్తీర్ణము, జనాభా మొదలగు వివరములు దిగువ యుదహరింపబడుచున్నవి:—

విస్తీర్ణము	జనాభా	పట్టణములు	గ్రామములు
౬౬౩౦ చదరపుమైళ్లు	౯౩౪౫౩౫	౧౬	౧౪౪౯
గ్రామప్రజలు ౮౧౯౬౦౦			

ఇతరజిల్లాలందువలెనే ఈ జిల్లా ప్రజలును వ్యవసాయముపైననే ఆధారపడి యున్నారు. వ్యవసాయము సంపూర్ణముగా కాలమాన పరిస్థితులపై నాధారపడియున్నదని వేరుగా చెప్పనక్కరలేదు.

నిజాం రాష్ట్రమునందు సాధారణముగా ౩౧-౯ అంగుళముల వర్షము కురియును. సహజముగా తెలంగాణాలో ౪౦ నుండి ౫౦ అంగుళములును, మహారాష్ట్రములో ౨౮ నుండి ౩౧ అంగుళములును దామాషాగా వర్షముకురియును కాని కర్ణాటకమునందెప్పుడును ౨౫ అంగుళములకంటెను యెక్కువగా వర్షము కురియలేదు. రాయచూరుజిల్లాలో ౧౨౯౪ ఫసలీనుండి ౧౩౧౦ ఫసలీవరకు ౧౭ సంవత్సరములలో దామాషాగా ౨౧.౩ అంగుళముల వర్షముకురిసినదని నిర్ణయింపబడినది. అతరువాత ౧౩౧౪ ఫసలీనుండి ౧౩౩౬ ఫసలీవరకు రెండు శతాబ్దములలో దామాషాగా ౨౦.౧౨ అంగుళముల వర్షము కురిసినటుల నిర్ధారణఆయినది. ఈజిల్లాలోని తాలూకాలలో ౧౩౨౧ ఫసలీనుండి ౧౩౪౦ ఫసలీవరకు యిరువదియేండ్లలో దామాషాగా కురిసిన వర్షపరిమాణము దిగువ యుల్లేఖింపబడుచున్నది:—

తాలూకాపేరు	దామాషా వర్షము.
౧. రాయచూరు	౨౧.౨౨ అంగుళములు
౨. అలంపూరు	౨౩.౧౬ ,,
౩. మాన్వి	౨౧.౭౫ ,,
౪. దేవదుర్గ	౨౪.౪౦ ,,
౫. లింగ్సుగూరు	౨౦.౯౩ ,,
౬. సింధనూరు	౨౨.౨౫ ,,
౭. గంగావతి	౨౧.౫ ,,
మొత్తము జిల్లాదామాషా వర్షము	౨౨.౦౯ ,,

అలంపూరు తాలూకాలోతప్ప మిగత అన్ని తాలూకాలలోను, పైన ఉదహరింపబడిన అంకెలవలన ౨౦ సంవత్సరములలో దామాషాగా తక్కువవర్షము కురిసినట్లు విశదమగుచున్నది. ప్రతితాలూకాలోను, జిల్లామొత్తము పైనను వర్షప్రసక్తి విశృంఖలముగానున్నది. ఈకారణముచేతనే ఈజిల్లాకు "క్షామప్రదేశము"అను ఖ్యాతి గలదు.

రాయచూరుజిల్లా క్షామగాధలు

హిందూదేశమునందలి యితర ప్రాంతములందువలెనే, హైదరాబాదు సంస్థానమునందును నిర్ణీతకాలములందు క్షామము ఇంచుమించుగా సంభవించుచునేయుండినది.

చరిత్రయు, క్షామవిచారణసంఘ నివేదికలును, ఈక్షామముల హృదయవిదారక గాధలచే నిండియున్నవి. పదునెనిమిదవ శతాబ్దాంతమున అనగా క్రీ. శ. ౧౭౯౧-౯౨ సంవత్సరము రాయచూరుజిల్లాయందు వ్యాపించిన క్షామము చరిత్రయందు "దొయిబుర్ర"(పుర్రెలకరువు) అను ఖ్యాతిని గాంచినది. ఈక్షామమునందు రాయచూరునందలి ౭౫౦ల సాలెవాండ్ర గృహములలో ౬ మాత్రము మిగిలినవి. ఈకాలమునందు జిల్లాయందెచటజూచిన నచటనే మనుష్య పుర్రెలు కానవచ్చుచుండెడివట. అందుచేతనే దీనిని ప్రజలుపుర్రెల కరువని పేర్కొనిరి.

క్రీ. శ. ౧౯౦౮ సం॥రపు కరవు

నిజాం రాష్ట్రమునందలి యితర జిల్లాలతోపాటు రాయచూరు, లింగ్సుగూరు జిల్లాలందును క్రీ.శ. ౧౯౦౮ సం॥మున క్షామము అధికముగా వ్యాప్తినొందుటచే యెక్కువగా నష్టకష్టములువాటిల్లెను. ఈ క్షామమునుగూర్చి లింగ్సుగూరు తాలూక్దారుగారు యిట్లు వ్రాసిరి:—

"వర్షములు లేకపోవుటచే పునాస పంటలు పండలేదు. అదివరకు దరిద్రప్రజలకు అహారయోగ్యధాన్యమగు రాగులు సర్వ సాధారణముగా రూపాయికి అరువదిసేర్లు అమ్మబడుచుండెను. ఇప్పుడు రూపాయికి ఎనిమిదిసేర్లు దొరకుటయు దుర్లభమయ్యెను. కొంతకాలము తర్వాత రూపాయికి రెండున్నరసేర్లు మాత్రము విక్రయింపబడెను. ఈవిశృంఖల పరిస్థితులలో సుమారు ఇరువదివేలమంది ప్రజలు, ఉత్తమ స్థితియందుగల యితరజిల్లాలకు వలసపోయిరి.

పై యభిప్రాయమును రాయచూరుజిల్లా తాలూక్దారు స్పష్టపరచుటయే గాక నాటిదుర్భిక్ష్యములను నిట్లు వర్ణించిరి:—

"క్షామ కాలమునందు రాయచూరులోని జాగీర్దారును దాదాపు యెనిమిదివేల రూపాయలనొసంగుటకు బీదప్రజలకు పంచిపెట్టెను. పిదప ప్రతిదినవారికి దినమునకు అరుఫర్లాంగుల జొన్నలను యొసగుచువచ్చిరి. ఇట్టి దయాదాక్షిణ్యములను చూపినప్పటికిని యెన్నియో వేల వ్యక్తులు మృత్యువాతబడిరని తెలిసినది." (సశేషము)

వర్షాభావము వలన పంటలు పాడగుట.

పశువులకు మేత కరువగుట.

క్షామబాధితులు ప్రభుత్వ సహాయముకోరుట.

(స్వకీయవిలేఖరి)

భువనగిరి అక్టో ౨౩

ఈయేడు భువనగిరితాలూకాయందు అశ్వినికార్తెలో గొప్పవర్షములు కురిసినందున చెరువులు, కుంటలు కొంతవరకు నిండుటచే, గానకాలమునందు వర్షములు కురియనందుననే తో చెరువు కుంటలకిందికి వరిపైరువాటిరి. కాని తరువాత వర్షములు లేకపోవుటచే పంట యెండిపోయినది. దిగువగ్రామముల స్థితికీవిధముగనున్నది:

గ్రామంపేరు	సేద్యమైన యకరాలు	నష్టమైనపంట
బాస	౧౦౦	౨౦౦ పుట్లు
మూటకోడూరు	౬౩	౧౨౫ ,,
జలాలిపురం	౩౦	౫౦ ,,

పైగ్రామములరైతులు తహసీలులో తమప్రాలు పంచానామాకొరకు దరఖాస్తిచ్చినారు.

పునాసపంట లెండిపోయినవి. రబ్బీ పైరులు సేద్యపరచు సమయము దాటినది. బీడు నేలయందు గడ్డి యెండిపోవుటచే పశువులకు మేతలేదు.

జనుగాము తాలూకాస్థితియు ఇట్లేగలదని తెలియుచున్నది.

అనావృష్టి తాండవము

తాలూకాలో పశువ్యాధి

రోగమువలన పైరునష్టము

(స్వకీయ విలేఖరి)

సిరిసిల్ల అక్టో ౧౭

ఈతాలూకాలో ఆర్ద్రకార్తెలో మంచివర్షములు కురియుటచే కరిపైరు విశేషముగా సేద్యముకావించిరి. అతివృష్టివలన ౧౫ దినముల తర్వాత పైరు బాగుపడెను. అతరువాత అనావృష్టివలన మూడునెలలకు పైరులు ఎండిపోవుచున్నవి.

మొక్క, జొన్న, ఆముదము పైరులు నష్టపడుచున్నవి. ఆముదమునకు "నుక్కదుప్పురుగు" వలన పారపెల్లి, జవారుపెట, గాలిపల్లి, తెంగలపల్లి గ్రామములలో అధికముగా నష్టము కలుగుటచే, దీనిని చెడిపి ఉలవలు అలుకుచున్నారు.

అనావృష్టిచే గడ్డి ఎండిపోయినది. పశువుల మేతకు కర్షకులు భయపడుచున్నారు.

పరపల్లి ప్రాంతములందు గుండెవాపు, జబ్బవాపుచే, పశువులు మరణించుచున్నట్లు వార్తలువచ్చుచున్నవి.

వేపంగిపైన రాళ్లవానలచే చాలచోట్ల నష్టమైనది. పైగా అల్లెవ, మధుమోహ బూదిదరోగము, గంపసుడిరోగము, జాజిరోగము దగులుటచే పైరంతయు నష్టపడినది.

క్షామ ప్రదేశముల పర్యటనము

ఆంధ్ర నాయకుల తీర్మానము

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు: అక్టో ౨౨.

ఈవిషయము సంపూర్ణ రహస్యముగా నుంచబడుచున్నను, ఆంధ్ర మహాసభా స్థాయిసంఘ సమావేశమునందు ఆంధ్ర జిల్లాలందు వ్యాప్తి నొందియున్న క్షామ సమస్య చర్చకువచ్చెనని రూఢిగా తెలియుచున్నది. క్షామ ప్రదేశముల పరిస్థితుల నవలోకించుటకును, క్షామనివారణకై అవలంబింపవలసిన విధానముల కనుగొనుటకును స్థాయిసంఘ సభ్యులలో కొందరు ప్రముఖులు త్వరలో ఆంధ్రజిల్లాలందు పర్యటనము గావించనున్నారనియు, వీరు పరిస్థితులను పర్యాలోచించి స్థాయి సంఘమునకు నివేదిక యర్పించుకొందురనియు తెలియుచున్నది.

గ్రంథాలయ పునరుద్ధరణ

(స్వకీయ విలేఖరి)

కరీంనగరము: అక్టో ౨౨

స్థానిక ఉస్మానియా ఆంధ్ర గ్రంథాలయము కార్యదర్శి జగన్నాథం గారి ఆకాల మరణము వలన కొంతకాలమునుండి శిథిలావస్థయందుండెను. ఇప్పుడు స్థానిక న్యాయవాద ప్రముఖులు అభిమానము వహించి గ్రంథాలయము పునరుద్ధరణ గావించ నుద్దేశించి, ఈ వారమునందు సమావేశమైరి. అందు దిగువ కార్యనిర్వాహకవర్గము యెన్నుకొనబడెను:

శ్రీ నేదునూరు కిషన్‌రావుగారు అధ్యక్షులు.
శ్రీ మన్నావ నరహరిరావు గారు ఉపాధ్యక్షులు.

సంయుక్త కార్యదర్శులు

శ్రీ పోలంపల్లి వెంకటరామారావు గారు
శ్రీ గూడూరు రామకిషన్‌రావుగారు

వీరుగాక, శ్రీ రాధాకిషన్‌రావు, శ్రీనివాసరావు, గోవిందరావు, సేటు లక్ష్మీనారాయణ, వేమనూరి చినకిషన్‌రావు, అదిపూడి లక్ష్మీనరసింహం, నరసింహాచార్యులు, పద్మాసింగు, గిరిధరసింగు, హాకీం మహ్మదు ఇబ్రాహీం గారలు సభ్యులుగా యెన్నికొనబడిరి.

గ్రంథాలయ నియమావళిని సిద్ధపరచుటకును, గ్రంథాలయారంభము నుండి నేటివరకును గ్రంథాలయము యొక్క ఆదాయవ్యయ నివేదికను సిద్ధపరచుటకును, ముందు గ్రంథాలయమునకు స్థిరత్వము గలిగించుటకు సూచనలు గావించుటకును శ్రీ నేదునూరు కిషన్‌రావు, పోలంపల్లి వెంకటరామారావు, గూడూరి కిషన్‌రావు, లక్ష్మీనరసింహము గారలతో కూడిన యొక ఉపసంఘము స్థాపింపబడినది. ఉపసంఘము మూడు నెలలలో నివేదికను సిద్ధపరచి మహాజనసభ కర్పించుకొన వలయును.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Balakrishna Reddy